@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన మీ.. వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం
తెలుగు దిన పత్రిక
MANA MI VARTA NEWS
గురువారం
29 అక్టోబర్ 2026
సూర్యపేట, హైదరాబాద్
సంపుటి : 02
సంచిక :116
పేజీలు : 12 వెల : 5/-
PUBLISHED AT SURYAPETA | HYDERABAD | KHAMMAM | KARIMNAGAR | MAHABOOBNAGAR | NALGONDA | NIZAMABAD | WARANGAL | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KURNOOL | MANGALAGIRI | NELLORE

వార్త
విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తాస్ఫూర్తి తెలుగు దినపత్రికకు విలేకరులు కావలెను.
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికీ అవకాశం ఉంటుంది
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
91-8522888459 9515342857

నీటి నాణ్యతపై రాజీ వద్దు!

ట్రీటెడ్ వాటర్ వినియోగంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



హైదరాబాద్

హైదరాబాద్ క్యూర్ పరిధిలో తాగు నీటి సమస్య రాకూడదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. భవన నిర్మాణాలకు, మొక్కలు, గార్డెనింగ్ వంటి అవసరాలకు శుద్ధి చేసిన నీటినే వినియోగించాలని సీఎం ఆదేశించారు. ట్రీటెడ్ వాటర్‌పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని అధికా రులకు సూచించారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పా టును ప్రోత్సహిం చాలని, డేటా సెంటర్లకూ శుద్ధి - మిగతా 10లో


- తాగునీటి సరఫరాకు ఆటంకం రాకూడదు
- నవంబర్ 1 నుంచి కొత్త ఆదేశాల అమలు
- నిర్మాణాలు, గార్డెనింగ్‌కు శుద్ధి చేసిన నీరే వాడాలి
- డేటా సెంటర్లకూ ట్రీటెడ్ వాటర్ సరఫరా
- ఎస్టీపీల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ
- ట్యాంకర్ల ట్రాకింగ్‌కు ప్రత్యేక వ్యవస్థ
- ట్రీటెడ్ వాటర్ కోసం టోల్‌ఫ్రీ నంబర్
- 26 ఎస్టీపీల నుంచి గ్రీన్ ట్యాంకర్ల ద్వారా పంపిణీ



తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- కీలక శాఖల్లో భారీ మార్పులు
- విద్యుత్ శాఖ నుంచి నవీన్ మిట్టల్‌కు ఉద్వాసన
- జయేష్ రంజన్‌కు మున్సిపల్ శాఖల నుంచి విముక్తి
- ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా వికాస్ రాజ్
- గిరిజన సంక్షేమ శాఖ బాధ్యతలు రాహుల్ బొజ్జాకు
- హెచ్ఎండీఏ బాధ్యతలు సర్ఫరాజ్ అహ్మద్‌కు
- పలువురు అధికారులకు కొత్త పోస్టింగులు

వివరాలు 10లో..



బ్యాలెట్ పద్ధతిలోనూ

కాంగ్రెస్‌కు తప్పని ఓటమి

- నాలుగు రాష్ట్రాల్లో 28 ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు
- కాంగ్రెస్ పరాజయంపై ప్రధాని మోదీ వ్యంగ్యాస్త్రాలు
- ఎన్నికల విధానంపై ప్రతిపక్షాలకు మోదీ కౌంటర్
- ఎక్స్ వేదికగా కాంగ్రెస్‌పై విమర్శలు
- ఎన్నికల ఫలితాలతో రాజకీయ వర్గాల్లో చర్చ
- మోదీ వ్యాఖ్యలపై కాంగ్రెస్ స్పందనపై ఆసక్తి

ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పాక్‌కు భారత్ ఆహ్వానం!

- దిల్లీలో నవంబర్ 20-22 వరకు ఎస్‌సీఓ సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్
- పది సభ్య దేశాలకూ ఆహ్వానం.. సాంస్కృతిక సంబంధాల బలోపేతమే లక్ష్యం
- ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి వద్దన్న రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



స్పెయిన్‌లో ఘోర ప్రమాదం

- రెండు హైస్పీడ్ రైళ్లు ఢీ.. 64 మంది మృతి!
- ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని పెడ్రో సాంచెజ్
- రెండు రైళ్లలో 500 మందికిపైగా ప్రయాణికులు
- తీవ్రంగా దెబ్బతిన్న బోగీల్లో సహాయక చర్యలు
- మాడ్రిడ్-అండలూసియా మార్గంలో రైళ్ల రాకపోకలు నిలిపివేత
- పోలీసు, అగ్నిమాపక, అత్యవసర బృందాల రంగప్రవేశం
- రైలు ప్రమాదంపై స్పెయిన్ ప్రధాని దిగ్భ్రాంతి
- హైస్పీడ్ రైళ్ల భద్రతపై మరోసారి ఆందోళనలు



స్పెయిన్‌లో ఘోర రైలు ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టోలెడో ప్రావిన్స్‌లో రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 64 మంది మరణించినట్లు సమాచారం. పలువురు ప్రయాణికులు గాయపడగా, క్షతగాత్రులను ఆసుపత్రులకు తరలించారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.



ఉద్యోగులకు, పెన్షనర్లకు

గుడ్ న్యూస్

- ఉద్యోగులు, పెన్షనర్లకు 3% డీఏ పెంపు
- 1.17 కోట్ల మందికి ప్రయోజనం
- జూలై 1 నుంచే అమలు
- కంటైనర్ల తయారీకి రూ.10 వేల కోట్లు
- గ్రామీణ అభివృద్ధికి రూ.7,395 కోట్లు
- పంచాయతీలకు ప్రత్యేక అధికారాలు
- క్రీడా వస్తువుల తయారీకి రూ.1,856 కోట్లు

ఓటరు జాబితాలో పేరున్నవారికి

మళ్లీ ఫారం-6 ఎందుకు?

- దిల్లీ ఎస్ఐఆర్‌పై ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించిన సుప్రీంకోర్టు
- ఓటు హక్కును తేలిగ్గా తొలగించలేరు.. పారదర్శకతపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు
- ప్రజలకు అర్థమయ్యేలా ఎస్ఐఆర్‌పై విస్తృత ప్రచారం చేయాలని ఆదేశం



ఎల్‌నినో కరువుపై అఖిలపక్ష కసరత్తు

- భట్టి విక్రమార్క అధ్యక్షతన కీలక సమావేశం
- తాగునీరు, సాగునీటి సరఫరాపై చర్చ
- ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికకు ప్రాధాన్యం
- రాజకీయ పార్టీల నుంచి సూచనల స్వీకరణ



హైదరాబాద్

ఎల్‌నినో ప్రభావం, లోటు వర్షపాతం కారణంగా రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు తెలంగాణ ప్రభుత్వం కార్యాచరణపై దృష్టి సారించింది. ఇందులో భాగంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన బుధవారం సచివాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రం లో వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు, ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వివిధ రాజకీయ పార్టీల నేతలతో చర్చించారు. కరువు నివారణకు అవసరమైన సూచనలు, సలహాలను స్వీకరించారు. వర్షపాతం లోటు నేపథ్యంలో రానున్న రోజుల్లో తాగునీటి అవసరాలను ఎలా తీర్చాలి, అందుబాటులో ఉన్న నీటి వనరులను ఎలా సంరక్షించాలి అనే అంశాలు సమావేశంలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ప్రజలకు తాగునీటి - మిగతా 10లో



వెయ్యి కి.మీ. రేంజ్ మిస్సైళ్లు

- క్షిపణి శిక్షణకు భారత్ వైపు జపాన్ చూపు
- 1,000 కి.మీ. రేంజ్ క్షిపణులపై శిక్షణకు యత్నం
- అటాక్ డ్రోన్ల ప్రయోగంపైనా చర్చలు
- భారత సైన్యం, డీఆర్‌డీవో అధికారులతో భేటీ
- భారత్‌లో పలు రక్షణ శిక్షణ కేంద్రాల సందర్శన
- ఇండో-పసిఫిక్‌లో రక్షణ బంధం బలోపేతం



ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు

ప్రత్యేక కమిటీలు

- మండల స్థాయిలో సమన్వయ బృందాల ఏర్పాటు
- ఎంపీడీవో అధ్యక్షతన కమిటీల నియామకం
- గ్రామీణ ఉపాధి, తాగునీటి భద్రతకు ప్రాధాన్యం
- 35,959 చెరువుల పరిధిలో పశుగ్రాసం సాగు
- నీటి తొట్టెల నిర్మాణం, మరమ్మతులకు చర్యలు
- చెక్‌డ్యామ్‌లు, వ్యవసాయ కుంటలతో నీటి సంరక్షణ
- గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రణాళికలు
- వారానికోసారి సమీక్ష.. కలెక్టర్లకు నివేదికలు

సంపాదకీయం

21 లక్షల మంది ఫాలోవర్లు.. 33 ఓట్లు!

మెరిసేదంతా బంగారం కాదు..అన్నమాట.. తాజాగా ఎన్నికల్లో చూస్తే తెలిసొస్తుంది. సోషల్ మీడియాలో 21 లక్షల మంది మనల్ని ఫాలో అవుతుంటే.. మనం ఒక గ్రామానికి సర్పంచ్ కావడం పెద్ద కష్టమేమీ కాదని అనిపించొచ్చు. కానీ రాజస్థాన్‌కు చెందిన ఓంప్రకాశ్ బిష్ణోయ్‌కు ఓటర్లు ఒక చిన్న సందేశం ఇచ్చారు. .ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, యూట్యూబ్‌లలో కలిపి 21 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్న ఈ జ్యోతిష్యుడికి సర్పంచ్ ఎన్నికల్లో దక్కినవి కేవలం 33 ఓట్లు. .ఓంప్రకాశ్‌కు ఇన్‌స్టాగ్రామ్‌లో 14 లక్షలకు పైగా ఫాలోవర్లు, ఫేస్‌బుక్‌లో 2 లక్షలకు పైగా అనుచరులు, యూట్యూబ్‌లో సుమారు 5.5 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. ఈ సంఖ్యలన్నీ కలిపి చూస్తే, ఆయన ఎన్నికల ప్రచారానికి బయలుదేరినప్పుడు ఊరంతా కాదు, ఊళ్లన్నీ కదిలివస్తాయని ఎవరైనా అనుకోవచ్చు. కానీ ఆయన పోటీ చేసింది రాజస్థాన్‌లోని జోధ్‌పూర్ జిల్లా ఓసియాన్ తహసీల్ పరిధిలో ఉన్న ఇండోన్ కీ ధానీ-ఎఎ గ్రామ పంచాయతీలో. ఓటర్లు సుమారు 1,600 మంది. వచ్చిన ఓట్లు 33.మరో అభ్యర్థి అయిన ఉపాధ్యాయుడికి 527 ఓట్లు వచ్చాయి. చివరకు కార్ల వ్యాపారం చేసే అభ్యర్థి సర్పంచ్‌గా గెలిచారు. ఈ ఫలితాన్ని చూస్తే ఒక విషయం అర్థమవుతుంది. ఇంటర్నెట్‌లో జనాన్ని సంపాదించడం ఒక కళ కావచ్చు. కానీ ఎన్నికల్లో జనాన్ని సంపాదించడం మరో కళ. మొదటి కళకు మంచి కెమెరా, ఆకర్షణీయమైన వీడియో, సరైన అల్గారిథమ్ సరిపోవచ్చు. రెండో కళకు మాత్రం ప్రజలు మిమ్మల్ని నమ్మాలి. ఆ నమ్మకాన్ని డబ్బు పెట్టి కొనలేరు, ఫాలోవర్ల సంఖ్య చూపించి అప్పుగా తీసుకోలేరు.ఓంప్రకాశ్ జ్యోతిష్యుడు.

ఓంప్రకాశ్ సుమారు 1,500 ఆవులున్న గోశాలను నిర్వహిస్తున్నానని, దాని కోసం 30 బిగాల భూమిని దానం చేశానని తెలిపారు. సర్పంచ్‌గా గెలిస్తే ప్రతి చిన్నారికి విద్య అందించడం, అనాథ జంతువులను ఆదుకోవడం, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా చూడటం తన లక్ష్యాలని చెప్పారు. గ్రామస్థులే తనను ఎన్నికల్లో పోటీ చేయమని ప్రోత్సహించారని కూడా వెల్లడించారు.ఇవన్నీ మంచి పనులే కావచ్చు. కానీ మంచి పని చేశామని చెప్పడం, ఆ పనుల ఆధారంగా ఓట్లు సంపాదించడం రెండూ వేర్వేరు విషయాలు. గోశాలలోని ఆవులు మనం చేసిన సేవకు సాక్షులుగా నిలబడవచ్చు. కానీ అవి పోలింగ్ బూత్‌కు వెళ్లి ఓటు వేయలేవు. సోషల్ మీడియాలోని ఫాలోవర్లు కూడా అదే పని చేశారు. తెర మీద కనిపించారు. ఓట్ల లెక్కలో మాత్రం కనిపించలేదు.గ్రామస్థులు పోటీ చేయమని ప్రోత్సహించారట. ప్రోత్సహించడం ఉచితం కాబట్టి చాలామంది చేసి ఉండొచ్చు అక్కడ మాట ఇచ్చినవాడే ఓటు వేస్తాడని హామీ లేదు. ఓటమి తర్వాత ఓంప్రకాశ్ వెల్లడించిన వివరాల ప్రకారం, తనకు వచ్చిన 33 ఓట్లలో 11 ఓట్లు కుటుంబ సభ్యులవే. మిగిలినవి సన్నిహితులు, తనతో కలిసి చదువుకున్నవారు వేశారని తెలిపారు.అంటే 21 లక్షల మంది ఫాలోవర్లున్న వ్యక్తికి ఎన్నికల సమయంలో కుటుంబ సభ్యులు, స్నేహితుల మద్దతే ప్రధానంగా కనిపించింది. ఈ లెక్క చూసి సోషల్ మీడియా కంపెనీలు బాధపడాల్సిన అవసరం లేదు. అవి తమ పని సరిగ్గానే చేశాయి. ఫాలోవర్లను చూపించాయి, వ్యూస్‌ను లెక్కించాయి, లైక్‌లను భద్రపరిచాయి. ఓట్లను మాత్రం హామీ ఇవ్వలేదు.

ఓంప్రకాశ్ ఓటమితో వెనక్కి తగ్గబోనని, గ్రామ ప్రజల కోసం పనిచేస్తూనే ఉంటానని చెప్పారు. అది స్వాగతించదగిన నిర్ణయమే. ఎన్నికల్లో గెలవకపోయినా ప్రజాసేవ చేయవచ్చు. గ్రామస్థుల నమ్మకాన్ని సంపాదించవచ్చు. తాను చెప్పిన లక్ష్యాలను ఆచరణలో చూపించవచ్చు. భవిష్యత్తులో ప్రజలు ఆయన పనిని చూసి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.కానీ ఈ ఎన్నిక ఒక చిన్న హెచ్చరికను మాత్రం ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ఒక చిన్న కుర్చీ సంపాదించాలన్నా ప్రజల విశ్వాసం కావాలి. ఫాలోవర్లు మీ పోస్టును పైకి తీసుకెళ్తారు. ఓటర్లు మాత్రమే మిమ్మల్ని పదవిలోకి తీసుకెళ్తారు. ఆ రెండింటి మధ్య తేడా తెలియకపోతే, లక్షల మందిని వెనకేసుకొచ్చిన నాయకుడికి కూడా చివరికి తన కుటుంబ సభ్యుల ఓట్లనే లెక్కపెట్టుకోవాల్సి వస్తుంది.

కాంగ్రెస్ ర్యాలీపై వర్తకుల ఆందోళన



న్యూఢిల్లీ : కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ, సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని కోరుతూ ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో నవంబర్ 1న కాంగ్రెస్ నాయకత్వంలోని ప్రతిపక్ష ఇండియా కూటమి భారీ ర్యాలీకి ప్లాన్ చేసింది. అయితే, ఈ ర్యాలీని వాయిదా వేయాలని, పండగ సమయంలో తమ వ్యాపారాలు దెబ్బతింటాయని ఢిల్లీ వర్తకుల సంఘం కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని కోరింది. పండుగల షాపింగ్ రద్దీ ఎక్కువగా ఉండే సమయంలో ఈ ర్యాలీ నిర్వహించడం వల్ల 21 ప్రధాన హోల్‌సేల్, రిటైల్ మార్కెట్లలో వ్యాపారాలు దెబ్బతిని రూ. 10,000 కోట్ల వరకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంది.ఈ ర్యాలీని దీపావళి ముగిసిన తర్వాత నవంబర్ 10 వరకు వాయిదా వేయాలని లేదా వాణిజ్య ప్రాంతాలకు దూరంగా వేరే ప్రాంతానికి మార్చాలని వర్తకుల సంఘం కాంగ్రెస్‌ను అభ్యర్థించింది. కాగా, ఈ ర్యాలీకి దాదాపు 10 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ పేర్కొంది. రాహుల్ గాంధీకి రాసిన లేఖలో ఛాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ చైర్మన్ బ్రజేష్ గోయల్ అక్టోబర్ 31, నవంబర్ 1 తేదీల్లో రోడ్ల దిగ్బంధం, ట్రాఫిక్ ఆంక్షల పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ సీజన్‌లో కస్టమర్లు దుకాణాలకు రాలేరని వ్యాపారులు భయపడుతున్నారని ఆయన పేర్కొన్నారు.సీటీఐ ప్రకారం.. 10 లక్షల మంది తరలివస్తే ఢిల్లీలోకి 15,000 నుంచి 20,000 వరకు వాహనాలు వచ్చే అవకాశం ఉంది. వీటిలో 10,000 నుంచి 12,000 బస్సులు, 5,000 నుంచి 7,000 వరకు కార్లు, మినీ బస్సులు, టెంపో ట్రావెలర్లు ఉండొచ్చు. రామ్‌లీలా మైదానం పరిసర ప్రాంతాల్లో కనీసం 200 వాహనాలకు కూడా పార్కింగ్ సదుపాయం లేనప్పుడు ఈ వాహనాలన్నింటినీ ఎక్కడ పార్క్ చేస్తారని ఆ సంస్థ ప్రశ్నించింది. పాత ఢిల్లీలోని 10 నుంచి 12 అడుగుల వెడల్పు మాత్రమే ఉన్న ఇరుకైన వీధుల్లో ట్రాఫిక్ స్తంభించిపోతుందని ఆందోళన వ్యక్తం చేసింది. ఆ వీధుల్లో ఒక ట్రక్కు నిలిచిపోయినా గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లు ఏర్పడతాయని తెలిపింది.ర్యాలీ వల్ల తీవ్రంగా ప్రభావితమయ్యే 21 మార్కెట్లను అఐ గుర్తించింది. వీటిలో చాందినీ చౌక్, సదర్ బజార్, ఖారీ బావోలీ, భాగీరథ్ ప్యాలెస్, చాబ్రీ బజార్, కశ్మీరీ గేట్, కరోల్ బాగ్, దరియాగంజ్, పహార్‌గంజ్, జామా మసీదు, లాజ్‌పత్ రాయ్ మార్కెట్‌లు ఉన్నాయి. అక్టోబర్ 10న జంతర్ మంతర్ వద్ద జరిగిన కార్యక్రమాన్ని ప్రస్తావిస్తూ.. దాదాపు 4,000 మంది గుమిగూడటం వల్లే సెంట్రల్ ఢిల్లీలో రాకపోకలకు ఆటంకం ఏర్పడి వ్యాపారులకు రూ. 3,000 కోట్ల నష్టం వాటిల్లిందని తెలిపింది. ఇక నవంబర్ 1 నాటి ర్యాలీ వల్ల పాత ఢిల్లీలోని వాణిజ్య కార్యకలాపాలు పూర్తిగా స్తంభించిపోయి రూ. 10,000 కోట్ల వరకు నష్టం వచ్చే అవకాశం ఉందని అంచనా వేసింది.ర్యాలీని వాయిదా వేయడం సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయ వేదికలుగా బూరారీ గ్రౌండ్ లేదా జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలను ఎంపిక చేసుకోవాలని ప్రతిపాదించింది. పండుగ సీజన్‌లో వ్యాపారాలకు నష్టం వాటిల్లకుండా వర్తకుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకోవాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని అర్థించింది.ఢిల్లీ వర్తకుల సంఘం ఆందోళనపై కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ స్పందించారు. వ్యాపారులకు మద్దతు తెలుపుతూ, ప్రభుత్వం మెట్రో సేవలను నిలిపివేసి, రోడ్లను మూసివేసి, రాజధానిని లాక్‌డౌన్ చేయడం ద్వారా వ్యాపారాలను దెబ్బతీసిందని ఆరోపించారు. ఈ ఆటంకాలను తన 'ఓటు చోరీ' ఆరోపణలతో ముడిపెడుతూ.. 'నాలుగో నిందితుడు'చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి ప్రధాని నరేంద్ర మోదీ తొలగించాలని డిమాండ్ చేశారు."ఢిల్లీలోని ప్రతి వ్యాపారవేత్తకు ఒకటే చెబుతున్నాను.. మేము మిమ్మల్ని అభిమానిస్తున్నాం.. మీ మాట వింటున్నాం. ప్రభుత్వం మెట్రోను ఆపేసింది, రోడ్లను మూసేసింది, మన రాజధానిని లాక్‌డౌన్ చేసింది. ఓటు చోరీ జరిగినప్పుడు ఏదీ సురక్షితంగా ఉండదు.. మీ షాపు, మీ పొదుపు, మీ పిల్లల భవిష్యత్తు కూడా. నాలుగో నిందితుడు అయిన జ్ఞానేష్ కుమార్‌ను తొలగించమని మోదీకి చెప్పండి.. ఆందోళనలు 30 సెకన్లలో ఆగిపోతాయి" అని రాహుల్ పేర్కొన్నారు.

పాదయాత్రకు అంతా సిద్ధం



కడప : గత కొన్నాళ్ళుగా పాదయాత్ర చేస్తాను అని చెప్తూ వస్తోన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ తాజాగా పాదయాత్రపై కీలక వ్యాఖ్యలు చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల ఉత్కంఠ నడుస్తున్న వేళ, తన సొంత నియోజకవర్గమైన పులివెందుల వేదికగా ఆయన క్యాడర్‌లో సరికొత్త జోష్ నింపే ప్రయత్నం చేసారు. ఈ సందర్భంగా రాబోయే సెప్టెంబర్ నెల నుంచి తాను రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర ప్రారంభించబోతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం రెండేళ్లలోనే తుడిచిపెట్టుకుపోతుందని జగన్ ధీమా వ్యక్తం చేయడం గమనార్హం.వైసీపీ కార్యకర్తలకు జరుగుతున్న పరిణామాలపై స్పందిస్తూ ప్రతి ఒక్కరికీ తోడుగా ఉంటానని జగన్ హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఒక వర్గం సమయం నడుస్తోందని, భవిష్యత్తులో తమ సమయం తప్పక వస్తుందని వ్యాఖ్యానించారు. అన్యాయం చేసిన ఎవరినీ వదిలిపెట్టబోమని, అన్నింటికీ వడ్డీతో సహా చెల్లిస్తామని పోలీసులకు జగన్ వార్నింగ్ ఇచ్చారు. తనపై రాజకీయంగా అన్యాయం చేయాలనుకుంటే ఎంతమంది వచ్చినా ఎదుర్కోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ తనకు అండగా నిలిచే పులివెందుల ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.ఈ తాజా ప్రకటనపై రాజకీయ వర్గాల్లో భిన్నమైన విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు వైఎస్ జగన్ పాదయాత్ర ప్రకటన ద్వారా పార్టీ శ్రేణుల్లో స్థానిక ఎన్నికల వేళ భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక సెప్టెంబర్ రెండు నుంచి జగన్ పాదయాత్ర మొదలుపెట్టే అవకాశం ఉందని భావిస్తున్నారు. మరోవైపు, అధికారంలో ఉన్న కూటమి నేతలు ఈ వ్యాఖ్యలను తప్పుబడుతున్నారు. ఓటమి నైరాశ్యంతోనే జగన్ పోలీసులపై, ప్రభుత్వంపై ఇలాంటి బెదిరింపు ధోరణి వ్యాఖ్యలు చేస్తున్నారని అధికార పక్ష నేతలు విమర్శిస్తున్నారు.

జగన్ సొంతూరులో షాక్

వైఎస్ జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులలో వైఎస్సార్‌సీపీకి ఊహించని షాక్ తగిలింది. నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీలు కూటమి ఖాతాలోకి చేరాయి. పులివెందుల నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకు 64 ఏకగ్రీవం అయ్యాయి. అలాగే 7 జెడ్పీటీసీ స్థానాలకుగాను 3 ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. పులివెందుల మున్సిపాలిటీలో కూడా మొత్తం 40 వార్డులకుగానూ 20 వార్డులు కూటమి ఖాతాలోకి చేరాయి..వైఎస్ జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కడప జిల్లా పులివెందుల నియోజకవర్గంలో కూటమి ఘన విజయం సాధించింది. పులివెందుల నియోజకవర్గంలోని 65 ఎంపీటీసీ స్థానాలకుగాను 64 ఏకగ్రీవమయ్యాయి. అలాగే నియోజకవర్గ పరిధిలో ఉన్న 7 జెడ్పీటీసీ స్థానాలకు 3 ఏకగ్రీవం అయ్యాయి. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏకగ్రీవాలను ప్రకటించారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఒకే నామినేషన్ దాఖలైన చోట ఏకగ్రీవాలను ప్రకటించారు. ఆయా జిల్లాల ఎన్నికల అధికారులు ప్రకటిస్తున్నారు. పులివెందుల నియోజకవర్గం వేంపల్లి మండలంలో 18 ఎంపీటీసీలకు 17 ఏకగ్రీవం అయ్యాయి.. వీటిలో టీడీపీకి 15, జనసేన పార్టీ, బీజేపీలకు చెరొకటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి. కేవలం అల్లిరెడ్డిపల్లె ఎంపీటీసీ స్థానానికి మాత్రమే పోలింగ్ జరగనుంది.పులివెందుల మండలంలోని ఐదు ఎంపీటీసీ స్థానాలు, వేముల మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాలు, చక్రాయపేట మండలంలోని 9 ఎంపీటీసీ స్థానాలు, తొండూరు మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లోనూ టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సింహాద్రిపురం మండలంలోని 8 ఎంపీటీసీ స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు. వైఎస్ కుటుంబం సొంత ఊరైన సింహాద్రిపురం మండలంలోని బలపనూరు ఎంపీటీసీ స్థానం టీడీపీకి ఏకగ్రీవమైంది. పులివెందుల నియోజకవర్గం పరిధిలోని 7 జెడ్పీటీసీలలో కూటమికి మూడుస్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిలో సింహాద్రిపురంలో వైఎస్సార్‌సీపీ అసలు నామినేషనే వేయలేదు. తొండూరు, చక్రాయపేటల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినా ఉపసంహరించుకున్నారు.. దీంతో ఈ మూడు ఏకగ్రీవం అయ్యాయి. కూటమికి ఏకగ్రీవమైన 64 ఎంపీటీసీల్లో చాలావరకు వైఎస్సార్‌సీపీ అసలు నామినేషన్లు దాఖలు చేయలేదు.. నామినేషన్లు వేసిన చోట్ల ఉపసంహరించుకున్నారు. అంతేకాదు కమలాపురం నియోజకవర్గంలో 6 జెడ్పీటీసీ స్థానాలు కూటమి ఖాతాలోకి చేరాయి. చెన్నూరు, సీకే దిన్నె, వల్లూరు, వీరపనాయనిపల్లె, పెండ్లిమర్రి జెడ్పీటీసీలు టీడీపీకి.. కమలాపురం జనసేనకు ఏకగ్రీవమయ్యాయి.ఇటు జమ్మలమడుగు నియోజకవర్గంలోని మూడు జెడ్పీటీసీలు (ముద్దనూరు, జమ్మలమడుగు, ఎర్రగుంట్ల) బీజేపీకి ఏకగ్రీవం అయ్యాయి. కొండాపురం జెడ్పీటీసీ టీడీపీకి ఏకగ్రీవం అయ్యింది. ఇటు బద్వేలు నియోజకవర్గంలో 7 జెడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి.. వాటిలో పోరుమామిళ్ల, బద్వేలు, అట్లూరు టీడీపీకి ఏకగ్రీవం అయ్యాయి. ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని ప్రొద్దుటూరు, మైదుకూరు నియోజకవర్గంలోని చాపాడు, రాజంపేట నియోజకవర్గంలోని వీరబల్లి, సిద్ధవటం టీడీపీ అభ్యర్థులకు ఏకగ్రీవం అయ్యాయి. మొత్తం మీద కడప జిల్లాలో కూటమికి జెడ్పీటీసీ, ఎంపీటీసీలు ఏకగ్రీవాలు అయ్యాయి. ఇటు వైఎస్ జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో 40 వార్డులకుగానూ కూటమికి 20 వార్డుల్ని ఏకగ్రీవం అయ్యాయి. ఇప్పుడు ఎంపీటీసీ, జెడ్పీటీసీలు కూడా కూటమికి ఏకగ్రీవం అయ్యాయి.

పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం







మనోహరబాద్ అక్టోబర్ 28 మన మీ వార్త ప్రతినిధి.

మండల కేంద్రం శుభం గార్డెన్స్ లో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ సందర్భంగా రక్త దాన శిబిర కార్యక్రమాన్ని మనోహరబాద్ పోలీసులు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అడిషనల్ ఎస్పీ విక్రాంత్ సింగ్ హాజరైయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్తాన్ని దానం చేయాలి, తద్వారా మన ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా పేదప్రజల అవసరం కొరకు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగ పడుతుందని కితాబిచ్చారు. రక్తదానం వలన ఒక ప్రాణాన్ని నిలబెట్టిన వారుగా ఉంటారని ఒక ప్రాణాన్ని క్రాప్ కాపాడిన వారుగా మనిషికి మనిషి తోడుగా రక్తదానం చేయడంతో పోయే ప్రాణాన్ని కాపాడేవారుగా ఒక నిండు ప్రాణాన్ని కాపాడినందుకు మీకు కూడా ఎవరో సహాయపడతారని ఈ సందర్భంగా తెలిపారు. తూప్రాన్ డిఎస్పీ మాట్లాడుతూ 44 వ జాతీయ రహదారిలో ఎక్కువగా వాహనాలు వెళ్ళటంతో ప్రమాదాలు ఎక్కువగా అవుతున్నాయని తెలిపారు ప్రమాదం జరిగినప్పుడు రక్తం అవసరం ఉన్నచో ఈ రక్తదానం సహాయపడుతుందని రక్త దానం చేసిన ఈ రక్తం తలసేమియా వ్యాధిగ్రస్తులకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఇందులో డీఎస్పీ నరేందర్ గౌడ్,సిఐ వెంకటరాజా గౌడ్, ఎస్ఐలు కరుణాకర్ రెడ్డి, సుభాష్ గౌడ్, గంగరాజు, మధుకర్,నరేష్, పోలీస్ సిబ్బంది మండలంలో వివిధ గ్రామాల సర్పంచ్ లు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు.

శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు!

- వివో ఆఫీస్ బిల్డింగ్, అంగన్‌వాడీ కేంద్రాల పనులు ప్రారంభానికి నోచుకోలేదు:

- సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకుల విమర్శ

: భూపాలపల్లి అక్టోబర్28 (మీవార్త)

జిల్లాలోని టేకుమట్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, శిలాఫలకాలకే పరిమితమయ్యాయని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, మండల కార్యదర్శి అశ్వద్ధామ విమర్శించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వివో ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు సైతం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని వారు పేర్కొన్నారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు శంకుస్థాపనలు





చేయడం, శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికే పరిమితమవుతున్నారని వారు విమర్శించారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రచారం చేసుకోవడంపై చూపుతున్న శ్రద్ధను, పనులు ప్రారంభించి పూర్తి చేయడంలో చూపడం లేదని మండిపడ్డారు.

ప్రజాధనం, ప్రజా అవసరాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు అన్నారు. వివో ఆఫీస్ బిల్డింగ్‌తో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శిలాఫలకాలకే పరిమితం కాకుండా ప్రజలకు వాస్తవంగా ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు కోరారు.

అర్నాబ్ తుఫాన్ ఎఫెక్ట్: జవహర్ నగర్ డంపింగ్ యార్డు బాధితులకు తక్షణ ఆరోగ్య భద్రత కల్పించాలి

- సీపీఐ(ఎంఎల్) నేత షేక్ షావలి

జవహర్ నగర్, అక్టోబర్ 28: (వార్త ప్రతినిధి)

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర తుఫాన్ 'అర్నాబ్' ప్రభావం నేపథ్యంలో జవహర్ నగర్ రాంకీ డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి వర్గం కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి డిమాండ్ చేశారు.

ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అర్నాబ్ తుఫాన్ బుధవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల-విశాఖ మధ్య యానాం సమీపంలో తీరం దాటిందని, దీని ప్రభావంతో గత రెండు రోజులుగా ఏర్పడిన వాతావరణ మార్పులతో కోస్తాంధ్ర, దక్షిణ ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిందని తెలిపారు. ఇప్పటికే డంపింగ్ యార్డు కాలుష్యంతో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలకు ఈ వాతావరణ మార్పులు మరింత ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, దీనిపై బాధితులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం, రాంకీదే బాధ్యత:

ప్రజల ప్రాణాల విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా, జరగబోయే ప్రతి ప్రాణ నష్టానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, రాంకీ యాజమాన్యమే నైతిక బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు కూటమి ప్రభుత్వం చేపట్టిన నత్తనడక సహాయక చర్యలతో జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని, తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో భారీగా ప్రాణ, ఆస్తి, పంట నష్టాలు సంభవించాయని అన్నారు. అలాంటి పరిస్థితి మన డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో పునరావృతం కాకుండా ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.

తక్షణ చర్యలు చేపట్టాలి:

1. క్షేత్రస్థాయిలో తక్షణమే తాగునీటి సరఫరా, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి.
2. డంపింగ్ యార్డులోని లక్షల టన్నుల చెత్త నుండి వచ్చే విషపూరిత లీచేట్ (మురుగు) నీటి ప్రవాహాన్ని అరికట్టాలి - ఇది ఆరెంజ్ అలర్ట్ కంటే ప్రమాదకరమని ఆందోళన వ్యక్తం చేశారు.
3. జనసాంద్రత ఎక్కువగా ఉండే యాప్రాల్, జవహర్ నగర్, నాగారం, దమ్మాయిగూడ, అంబేద్కర్ ప్రధాన రోడ్లపై చెత్త లారీల రాకపోకలను నిలిపివేయాలి.
4. దోమలు, దుర్వాసన, కలుషిత నీటి నుండి ప్రజలను కాపాడేందుకు బ్లీచింగ్, క్యాపింగ్ వంటి పారిశుధ్య చర్యలు వేగవంతం చేయాలి.



ప్రైవేటు కార్పొరేట్ సంస్థ అయిన రాంకీ లాభాల కోసం కాకుండా, ప్రజల ప్రాణాల కోసం పాటుపడాలని, పాలకులు అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజల పాలిట శాపంగా మారాయని విమర్శించారు. ప్రకృతిని విధ్వంసం చేస్తూ వాతావరణ మార్పులకు కారణమవుతున్న కార్పొరేట్ విధానాలను ప్రశ్నించనంత కాలం సామాన్య, పేద, మధ్య తరగతి ప్రజలే ఇలాంటి తుఫాన్లకు బలవుతారని షేక్ షావలి పేర్కొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు.





-అధికారి ప్రతాప్ సింగ్ ఆదేశం

-జిల్లాలో శివ్వంపేట మండలం చివరి స్థానం.

-అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలి.. సమావేశంలో సర్పంచుల విజ్ఞప్తి.

శివ్వంపేట మీ వార్త ప్రతినిధి అక్టోబర్ (28):

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మండలంలో ఆశించిన స్థాయిలో ముందుకు సాగడం లేదని, జిల్లాలో శివ్వంపేట మండలం చివరి స్థానంలో ఉందని మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్ అన్నారు.ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, అర్హులైన లబ్ధిదారులు త్వరగా ఇళ్లను నిర్మించుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రమైన శివ్వంపేటలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం ఆయన అధ్యక్షతన మండల సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. శభాష్‌పల్లి గ్రామంలో వాటర్ ట్యాంకు శిథిలావస్థకు చేరిందని, ట్యాంకులోకి దిగేందుకు అవసరమైన నిచ్చెన లేకపోవడంతో గత పదేళ్లుగా శుభ్రం చేయలేని పరిస్థితి నెలకొందని తెలిపారు.గ్రామంలో టైమర్ వైర్ లేకపోవడంతో వీధి దీపాలు నిరంతరం వెలుగుతూ విద్యుత్ వృథా అవుతోందని సర్పంచ్ అయ్యగారి యాదగిరి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన పేదలకు ఇప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాకపోవడంతో వారు తీవ్ర నిరాశకు గురవుతున్నారని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు.అర్హులను గుర్తించి ఇళ్ల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ అధికారి లావణ్య మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రబీ సీజన్‌లో వరి సాగును తగ్గించి,ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించేలా సర్పంచులు చొరవ తీసుకోవాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి పేర్కొన్నారు.నీటి వృథాను అరికట్టకపోతే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రతి గ్రామంలో కనీసం ఐదు ఇంకుడు గుంతలు నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ సూచించారు.వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకోవచ్చన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారులు తమ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఖర్చులను తగ్గించుకునేలా పిల్లలు లేకుండా గోడలతో నిర్మించుకోవచ్చు అని మండల ప్రత్యేక అధికారి ప్రతాప్ సింగ్ సూచించారు. పిల్లర్లు నిర్మించకుండా గోడలతో ఇళ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా ఖర్చు అప్పులపాలు కాకుండా ప్రభుత్వం అందించే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమావేశంలో గ్రామాల అభివృద్ధి,తాగునీటి సమస్యలు, విద్యుత్ వృథా నివారణ, వ్యవసాయం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిపై చర్చించారు. ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, ఎంపీఓ తిరుపతిరెడ్డి, అధికారులు సర్పంచ్లు పాల్గొన్నారు.

ఎంపి అరవింద్ భిక్షాటన చేయడం సిగ్గుగా అనిపించింది

(మన మీ వార్త న్యూస్):-



ఎంపి అరవింద్ భిక్షాటన చేయడం సిగ్గుగా అనిపించిందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే భూపతిరెడ్డి మాట్లాడుతూ ఎంపీ అర్వింద్ భిక్షాటన చేయాలంటే మోడీ ఇంటి ముందు, పార్లమెంట్ ముందు భిక్షాటన చేయాలని, రాష్ట్రానికి రావాల్సిన నిధుల కోసం భిక్షాటన చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిధులతో 65 శాతం బ్రిడ్జి పనులు పూర్తయిందని, రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. పసుపు బోర్డు పై ఓపెన్ డిబెట్ కి సిద్ధమని, అన్ని ఆధారాలతో పసుపు బోర్డు కార్యాలయం నేను రావడానికి అన్ని ఆధారాలతో వస్తానన్నారు. పసుపు బోర్డు తేవడం అనేది బోర్డు తలిగించడం కాదని,పసుపు బోర్డు ఆఫిస్ కార్యాలయం మేమే అద్దెకు ఇచ్చామని, బోర్డు వల్ల ఏం ప్లానింగ్ ఉంది చెప్పాలన్నారు. ధర పెరగడాకి కారణం పసుపు పంట షతేజ్ వల్ల ధర పెరిగిందని, దమ్ముంటే 8 మంది ఎంపీ లు కేంద్రానికి రావలసిన నిధుల కోసం కొట్లాడాలన్నారు. మూసి రివర్స్ ప్రక్షాళన, మెట్రో పొడిగింపు, త్రిపుర ఆర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పాలమూరు, రంగారెడ్డి జాతీయ హోదా కల్పించాలని అంతే కానీ రోడ్ల పై భిక్షాటన చేస్తే ఏం వస్తుందని అన్నారు.

సర్కిల్ కార్యాలయాలను తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్





(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 28, లి(నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

నగరంలోని సర్కిల్ కార్యాలయాలను మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తనిఖీ చేశారు. బుధవారం ఉదయం సర్కిల్ నంబర్ 1, సర్కిల్ నంబర్ 2లోని హమాల్ వాడి, శివాజినగర్ లోని జోన్ కార్యాలయాలను మున్సిపల్ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయాల్లో మున్సిపల్ కార్మికుల హాజరు రిజిస్టార్ ను పరిశీలించారు పారిశుద్ధ్య కార్మికుల హాజరును పరిశీలించారు.కార్మికుల హాజరును పరిశీలించి, విధులు సక్రమంగా నిర్వహించాలని జోన్ ఇంచార్జిలకు సూచించారు. సమయానికి హాజరు కానీ వారిని గుర్తించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.

మర్డర్ కేసులో ఒకరికి జీవితఖైదు



(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 28, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-

బూతు మాటలు తిట్టాడు అని ఒక వ్యక్తిని హత్య చేసిన కేసులో ముద్దాయి బైరి నర్సాగౌడ్ కు జీవిత కారాగార శిక్ష విధిస్తూ నిజామాబాద్ సెషన్స్ జడ్జి జీవిఎన్ భారత లక్ష్మీ బుధవారం తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ ధర్పల్లి రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.తాటిపాముల శివప్రసాద్ గౌడ్, బైరి నర్సాగౌడ్ నిజామాబాద్ రూరల్ మండలం కొత్తపేట మల్కాపూర్ గ్రామ వాస్తవ్యులు.2024 జూన్ 6 న ఉదయం శివప్రసాద్ దైవ దర్శనం చేసుకుందామని వెళ్తుండగా మార్గమధ్యలో నర్సాగౌడ్ ఎదురు పడటంతో తనను ఉద్దేశించి శివప్రసాద్ బూతు మాటలు తిట్టిండు అని కోపగించి దగ్గరలో ఉన్న కట్టెతో తలపై కొట్టి గాయపరచాడు.తనను చెప్పుకోలేని బూతు మాటలు తిట్టాడు అని మనసులో రగిలిపోయిన మరింత కోపం తెచ్చుకున్న నర్సాగౌడ్ మళ్లి మధ్యాహ్నం మూడు గంటలకు శివప్రసాద్ ఇంటికి వెళ్లి వెంట తెచ్చుకున్న కట్టెతో బలంగా తలపై ఇతర శరీర భాగాలపై తీవ్రంగా కొట్టడంతో గాయాలపాలైన అతనిని కటుంబ సభ్యులు నిజామాబాద్ నగరంలోని ప్రగతి ఆసుపత్రిలో చేర్పించారు.ఆ తర్వాత అతన్ని నిజామాబాద్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు.ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతూ కోమాలోకి వెళ్లడంతో శివప్రసాద్ బతికే అవకాశాలు లేవని వైద్యులు తెలపడంతో కుటుంబ సభ్యులు ఇంటికి తీసుకువెళ్లారు. ఇంటికి వెళ్లిన తరువాత అతను మరణించాడని వారు తెలపడంతో పోలీసులు వైద్యులు పోస్ట్ మార్టం నిర్వహింప జేశారు. సమగ్ర నేర విచారణ అనంతరం పోలీసు అధికారులు ఛార్జీషీట్ ను కోర్టులో సమర్పించారు.ముద్దాయి నర్సాగౌడ్ పై హత్య నేరం రుజువు అయినట్లు నిర్ధారించింది. హత్యనేరంకుగాను జీవితఖైదు తో పాటు ఐదు వేల రూపాయల జరిమానా విధిస్తూ సెషన్స్ జడ్జి భారత లక్ష్మీ తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని యెడల అదనంగా ఆరు నెలల జైలు శిక్ష అనుభవించాలి జడ్జి తమ తీర్పు లో పేర్కొన్నారని పి పి రాజేశ్వర్ రెడ్డి తెలిపారు.

పేల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరి సాగుకు దూరంగా ఉండాలి

ఇందల్వాయి : ఇందల్వాయి మండలంలోని రంజిత్ నాయక్ తండా, త్రియంబక్‌పేట్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భూగర్భ జలాల తగ్గుదలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగు చేయగల జొన్న, మినుము, పెసర, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక చేసుకోవాలని కోరారు.

జవహర్ నగర్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోండి - కీసర ఆర్డీవోకు కాంగ్రెస్ నేతల వినతి

జవహర్ నగర్, అక్టోబర్ 28 (వార్త ప్రతినిధి)



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నేతలు మేడ్చల్ జిల్లా కీసర డివిజన్ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) ను కలిశారు. మాజీ మేయర్, జవహర్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతగాని శాంతి - కోటేష్ గౌడ్ అధ్వర్యంలో కాంగ్రెస్ నేతల బృందం మంగళవారం ఆర్డీవోను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జవహర్ నగర్ పరిధిలో చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న పట్టా సమస్యలు, రెవెన్యూ సంబంధిత ఇతర అంశాలతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పేద, మధ్య తరగతి ప్రజలకు చెందిన పట్టాల సమస్యను ప్రాధాన్యతగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఆర్డీవో సానుకూలంగా స్పందించారని, సంబంధిత రెవెన్యూ రికార్డులను పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, నాయకులు పల్లె సత్యం, వంశరాజు, ఓడుపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డైట్ విద్యార్థుల బోధనా తీరును పరిశీలించిన అధ్యాపకులు





మన మీ వార్త తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు అక్టోబరు 28

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గడి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 40 రోజులుగా ఉపాధ్యాయ శిక్షణలో భాగంగా బోధన చేస్తున్న డైట్ విద్యార్థుల బోధనా తీరును పరిశీలించేందుకు కరీంనగర్ డైట్ సీనియర్ అధ్యాపకులు హబీబ్ బుధవారం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులతో కొంత సమయం గడిపి, వారి అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. శిక్షణార్థులకు బోధనా పద్ధతులు, చిన్నారుల మానసిక స్థితిని అర్థం చేసుకుంటూ నాణ్యమైన విద్య అందించడంపై సూచనలు చేశారు. పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంపు, పరిశుభ్రత, పచ్చదనం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజును ప్రత్యేకంగా అభినందించారు.

ఇట్టి కార్యక్రమంలో రశ్మీధర్ తేజ ఉపాధ్యాయ శిక్షణ కళాశాల చైర్మన్ వెంకటేశ్వర్ రావు,ఉపాధ్యాయులు పూర్ణ చందర్, ధన లక్ష్మి, సరస్వతి, శ్రీనివాస్, రాజ్ కుమార్, అబ్దుల్ రహూఫ్ ఇన్స్ట్రక్టర్ ప్రసన్న, అధ్యాపకులు నరేష్, అజీజ్, శ్రీనివాస్, నటరాజ్,హాజీయ తుమ్మనపల్లి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

శేరి సతీష్ రెడ్డి చేతుల మీదుగా ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ఘన ప్రారంభోత్సవం

కూకట్పల్లి అక్టోబర్ 28 మన మీ వార్త



డాక్టర్ రాంబాబు ఆహ్వానం మేరకు కెపిహెచ్బి కాలనీలోని టెంపుల్ బస్ స్టాప్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీని శేరి సతీష్ రెడ్డి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో నాణ్యమైన వైద్య సేవలు అందించడం ఎంతో అవసరమని, వైద్య రంగంలో సేవా దృక్పథంతో ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. నూతనంగా ప్రారంభమైన ఆర్లియా క్లినిక్ అండ్ ఫార్మసీ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు కి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు : కూకట్పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కోఆర్డినేటర్ మేకల మైకేల్, ఉమ్మడి కెపిహెచ్బి డివిజన్ మాజీ అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్, కొమ్ము బాబు, శ్రీధర్ చారి, గిరి నాయుడు, యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కళ్యాణ్, వసంతనగర్ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గా, నాగబాబు తదితర నాయకులు, మిత్రులు పాల్గొన్నారు.

కుమార్తె ప్రేమ వివాహంతో మనస్తాపం చెందిన తండ్రి బలవన్మరణం.

నందిపేట్ : నందిపేట్ మండలం వెల్మల్ గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బండకాడి రాజన్న (50) కు నలుగురు కుమార్తెలు ఉన్నారు. చిన్న కుమార్తె (19) అదే గ్రామానికి చెందిన యువకుడిని ప్రేమించి, బుధవారం ఇంటి నుంచి వెళ్లి వివాహం చేసుకుంది. తనకు ఇష్టం లేని పెళ్లి జరగడంతో పరువు పోయిందని రాజన్న మానసికంగా కుంగిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మనస్తాపంతో గురువారం ఉదయం ఆయన తన పొలంలో బలవన్మరణానికి పాల్పడ్డారు. మృతుని భార్య బండకాడి లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. శవ పంచనామా నిర్వహించి, దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ వినయ్ తెలిపారు. ఆత్మహత్య సమస్యకు పరిష్కారం కాదు.

పాత్రికేయులు లేని సమాజం చీకటిమయం: ప్రొఫెసర్ పురుషోత్తం

- ఘనంగా ఐఎఫ్ డబ్ల్యూజే 76 వ వ్యవస్థాపక వేడుకలు

హైదరాబాద్, అక్టోబర్ 28 (మల్లేష్ మీవార్త ప్రతినిధి) :





సూర్యుడు లేని సమాజం ఏ విధంగా ఉంటుందో జర్నలిస్టులు లేని సమాజం కూడా అదే విధంగా ఉంటుందని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తం అన్నారు. బుధవారం హైదరాబాద్ లోని చిక్కడపల్లి లో గల త్యాగరాయ గాన సభలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) 76వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని పలువురు సీనియర్ పాత్రికేయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పురుషోత్తం మాట్లాడుతూ,పాత్రికేయులు సమాజానికి వెలుతురులాంటి వారని, పాత్రికేయులే లేకపోతే సమాజం చీకటిమయమవు తుందని అన్నారు. మనిషి కి ప్రాణవాయువు ఎలాగో... సమాజానికి జర్నలిజం, జర్నలిస్టులు కూడా అలాగే వసరమన్నారు.జర్నలిస్టులు సమాజానికి దిశా నిర్దేశం చేసే వారని, అటువంటి జర్నలిస్టులు నేడు అత్యంత దయనీయమైన స్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు పత్రికలు, పాత్రికేయులంటే సమాజానికి, ప్రభుత్వాలకు దిశా నిర్దేశం చేసే స్థాయిలో ఉండేదని, కానీ ప్రస్తుతం రాజకీయ నాయకులు, పాలకులు జర్నలిస్టులను పావులుగా వాడుకుంటున్నారే తప్ప జర్నలిస్టుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల విషయమై చాలా నిర్లక్ష్యం చేశాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం సుముఖంగా ఉన్నారని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తనవంతు బాధ్యతగా అన్ని విధాలుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని న్నారు. మీడియా సంస్థలు, విద్యా, వైద్య సంస్థలు చదువుకున్న వారి చేతిలో లేవని, కేవలం పెట్టుబడిదారుల చేతుల్లో మాత్రమే ఉన్నాయని, అందుకే సమాజంలో ఇటు పత్రికలకు అటు జర్నలిస్టులకు విలువలు లేకుండా పోయాయని విమర్శించారు. గతంలో పత్రికలు నిజాలు మాత్రమే రాసేవని, పత్రికలో అగ్గిపెట్టెంత వార్త వస్తే ఎంతో స్పందన వచ్చేదని, ప్రస్తుతం నిజాలు రాసే పత్రికలు కరువయ్యాయని అన్నారు. సమాజం కోసం నిరంతరం శ్రమించే జర్నలిస్టులకు సంక్షేమ ప్రయోజనాలు సమకూర్చకపోవడం దారుణమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్క రంగానికి ఏదో ఒక లబ్ధి చేకూరుస్తున్న ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరించడం చాలా బాధాకరమని అన్నారు. నిరంతరం ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడంలో ముందున్న జర్నలిస్టులు తమ సమస్యలను తాము పరిష్కరించుకోవడంలో విఫలమవుతున్నారని అన్నారు. జర్నలిస్టులకు భూములేవు, జాగలు లేవు, హెల్త్ కార్డులు లేవు, సంక్షేమ పథకాలు లేవని అన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు సంఘటితంగా తమ యూనియన్ల హయాంలో ఉద్యమించి హక్కులను సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ గా తనకు జర్నలిస్టుల తో విడదీయరాని అనుబంధం ఉందని, తెలంగాణ ఉద్యమ సమయం లో సైతం జర్నలిస్టులతో కలిసి పోరాడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని, అందుకే జర్నలిస్టుల కష్ట సుఖాలు తనకు తెలుసని ప్రొఫెసర్ పురుషోత్తం అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 76వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పాత్రికేయులను సన్మానించడం అభినందనీయమని, ఇది సమాజంలో మంచి సాంప్రదాయమని అన్నారు. సమాజానికి విశిష్ట సేవలందించిన సీనియర్ పాత్రికేయులను మర్చిపోకుండా గౌరవించుకోవాలని, ఈ సాంప్రదాయం ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, దేశంలో జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక మొదటి యూనియన్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం అని అన్నారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం సాధన కై దేశవ్యాప్తంగా పోరాడుతుందని, అదేవిధంగా రిటైర్డ్ పాత్రికేయుల కోసం జాతీయ పెన్షన్ పథకం,జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు కోసం ఉద్యమిస్తుందని అన్నారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ సంఘానికి అనుబంధంగా ఉన్న తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బలోపేతమై త్వరలో జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణ ప్రకటిస్తుందని మామిడి సోమయ్య వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు టి. ఉడయవర్లు, నందిరాజు రాధాకృష్ణ, అద్దంకి శ్రీరామ కుమార్, సిబి లక్ష్మి, యర్రమిల్లి రామారావు తదితరులను ఘనంగా సన్మానించి మెమొంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ కుంచం శ్రీనివాస్,బి.మల్లేష్ గౌడ్ , హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి.రవి కుమార్, కో-కన్వీనర్లు శ్రీనివాస్ గౌడ్, ఎం. రవికుమార్, రాష్ట్ర నాయకులు పి.ఆనందం, కె.పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో నషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన ర్యాలీ

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 28, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణమే లక్ష్యంగా యువతలో మాదకద్రవ్యాల వినియోగంపై అవగాహన కల్పించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. బుధవారం నిజామాబాద్‌లోని ఎన్టీఆర్ చౌరస్తా నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ రాజీవ్ గాంధీ ఆడిటోరియం వరకు కొనసాగింది. నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, అదనపు కలెక్టర్ రాజా గౌడ్ లు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో విద్యార్థుల భాగస్వామ్యంతో గవర్నర్‌తో వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకత, ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదిగి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సందేశాన్ని అందించారు. మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తి ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా కుటుంబ వ్యవస్థపై, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ,విద్యపై దృష్టి సారించి,ఆరోగ్యకరమైన అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి (సీఈఓ),జిల్లా విద్యాశాఖాధికారి (డీఈఓ) సాయ గౌడ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రాజశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి సౌందర్య, మండల విద్యాశాఖాధికారి సాయ రెడ్డి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడు డా. విశాల్,ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిజామాబాద్ జిల్లా శాఖ చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ, వైస్ చైర్మన్ డా.శ్రీను నాయక్, కోశాధికారి కెంపుల నాగరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జెస్సు అనిల్ కుమార్, కార్యవర్గ సభ్యులు డీకొండ యాదగిరి, మల్లెపుల జగన్మోహన్ గౌడ్,జూనియర్ రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ చౌహాన్ బాలాజీ, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు బుస్సా అంజనేయులు, కరీపె రవీందర్, కొండ సత్య ప్రసాద్, యెండల సుధాకర్, పద్మ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిర్భావ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలి.

- అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య

చిట్యాల అక్టోబర్ 28 (మీవార్త)



అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్నందున నవంబర్ 14న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలని అంబేద్కర్ ఫెలోషిప్ జాతీయ అవార్డు గ్రహీత ఏవైఎస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య అన్నారు.

చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ , మాసు రాజయ్య లతో కలసి మల్లయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా దేశ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల తల రాతలు మార్చి భవిష్యత్ తరాల వారికి పునాది వేసిన భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి పేరుమీద ఏర్పాటుచేసిన అంబేద్కర్ యువజన సంఘం 1033/77 ఇది 50 వసంతాలు పూర్తి చేసుకున్నదని తెలిపారు. అంబేద్కర్ వాదులు మేధావులు సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ జే బి రాజు ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సంఘం స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి అయినదని తెలియ జేయుచు నవంబర్ 14న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదారాబాద్ లో నిర్వహించే 50వ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయడానికి. గ్రామ స్థాయి.నుండి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అంబేద్కర్ వాదులు మేధావులు ఉద్యోగులు శ్రేయోభిలాషులు మిత్రులు వివిధ సంఘాల నాయకులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా అందరూ విచ్చేసి గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు . గతంలో ఉన్న అంబేద్కర్ యువజన సంఘాలని రద్దు చేసినందున నూతన కమిటీలను పూర్తి చేయాలన్నారు.

శ్రీవేంకటేశ్వర స్వామివారి సేవలో పాల్గొన్న టీటీడీ బోర్డు సభ్యుడు ఎన్. నర్సిరెడ్డి, ప్రముఖులు



హైదరాబాద్, అక్టోబర్ 28 (మన మీ వార్త): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి సన్నిధిలో సహస్ర దీపాలంకార సేవ భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వైభవం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ పవిత్ర సేవలో టీటీడీ బోర్డు సభ్యుడు ఎన్. నర్సిరెడ్డి, డైరెక్టర్ త్రినాథరావు, గడ్డం రవికుమార్, రైటర్ శ్రీనివాస్ పాల్గొని శ్రీవారి సేవలో భాగస్వాములయ్యారు.తిరుమలలో భక్తుల ఆధ్యాత్మిక అనుభూతిని మరింత పెంపొందించే సహస్ర దీపాలంకార సేవలో భాగంగా వెలిగించిన దీపాల కాంతులు ఆలయ ప్రాంగణంలో భక్తిమయ వాతావరణాన్ని నింపాయి. శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకుంటూ, భక్తిప్రపత్తులతో నిర్వహించిన ఈ సేవలో పాల్గొన్న ప్రముఖులు స్వామివారి ఆశీస్సులు పొందారు.శ్రీవారి సన్నిధిలో పవిత్రమైన సహస్ర దీపాలంకార సేవలో పాల్గొనడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. తిరుమల క్షేత్రంలో నిర్వహించే ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తుల్లో భక్తిభావాన్ని, ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీవేంకటేశ్వర స్వామివారి కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని, సమాజంలో సుఖశాంతులు, సౌభాగ్యాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు.



printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512

మృతుల కుటుంబాలను పరామర్శించిన సిరికొండ

చిట్యాల అక్టోబర్ 28 మీవార్త



చిట్యాల మండలంలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను మాజీ స్పీకర్ శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదన చారి పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు. మండలంలోని వెంచరామి గ్రామంలో మృతి చెందిన



పబ్బా రాములు కుటుంబ సభ్యుల్ని పరామర్శించి మృతిని చిత్రపటానికి పూలను సమర్పించి నివాళులర్పించారు అనంతరం అదే గ్రామంలో పాము కాటుకు గురై చికిత్స పొంది ఇంటికి వచ్చిన బీ ఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గుర్రం నరేందర్ ను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు ఇబ్బందులు కలిగితే తోడుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఇదే మండలం నవాబుపేట గ్రామంలో ఇటీవల మృతి చెందిన చెక్క నరసయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కుటుంబ పెద్దలు మృతి చెందడం చాలా బాధాకరమని బాధితులు తమ బాధను దిగమింగుకోవాలన్నారు. ఆపద కాలంలో బీ ఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంచర్ మీ గ్రామ బీ ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నవాబుపేట గ్రామంలోని నాయకులు తీగల బాలకృష్ణ .మోత్కూరి సంతోష్. దువ్వల ప్రవీణ్. చెక్క రవి. కత్తెరసాల సారయ్య .ఎండి అబ్బాస్. ఎండి హైమత్. మోత్కూరి విజయ్. ఆకాష్. దిలీప్. మేకల శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ జిల్లా రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా కొట్టే శ్యామ్ రావు

- శ్యామ్ రావును ఘనంగా సత్కరించిన తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



హైదరాబాద్, అక్టోబర్ 28 (మన మీ వార్త):

హైదరాబాద్ జిల్లా తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నియమితులైన కొట్టే శ్యామ్ రావును ఘనంగా సత్కరించారు. బుధవారం తార్నాకలో నిర్వహించిన రియల్టర్స్ సమావేశంలో తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. నరసయ్య శ్యామ్ రావుకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లాలో తెలంగాణ రియల్టర్స్ అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి, రియల్టర్ల సంక్షేమం కోసం కృషి చేయాలని సూచించారు. జిల్లాలో అసోసియేషన్‌ను పటిష్టమైన సంస్థగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రియల్టర్లు కే. వెంకటేశ్వర్లు, మొహమ్మద్ ఈసా, మోహన్, జయపాల్ రెడ్డి, కోలా బాబురావు, భిక్షపతి, ఎం. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కాసిపేటలో ఘనంగా బొడ్డెమ్మ ఉత్సవాలు

- నేస్తమా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో వేడుకలు



కాసిపేట, అక్టోబర్ 28 :(మన మీ వార్త మండల ప్రతినిధి)

మంచిర్యాల జిల్లా కాసిపేట మండల ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ నేస్తమా ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బొడ్డెమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సద్దుల బతుకమ్మ అనంతరం తొమ్మిది రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో వేడుకలను జరుపుకున్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఈ కార్యక్రమంతో కాసిపేటలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామాల్లో పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహిళలు, ఆడపడుచులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎస్టీ కమిషనర్‌కు గిరిజన గ్రామాల సమస్యలపై వినతి

ఇందల్వాయి ఇందల్వాయి మండల పరిధిలోని గిరిజన గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎస్టీ కమిషనర్ జె. హుస్సేన్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గంగారం తండా గ్రామపంచాయతీ సర్పంచ్ సంగీత దిలీప్, ఉపసర్పంచ్ ధూమతో కలిసి మండలంలోని గిరిజన గ్రామాల సమస్యలను కమిషనర్‌కు వివరించారు.
ఇందల్వాయి మండలంలో సుమారు 25 వేల నుంచి 30 వేల మంది ఎస్టీ జనాభా ఉన్నారని, మండల పరిధిలోని 17 గ్రామపంచాయతీల్లో అనేక సమస్యలు ఉన్నాయని కమిషనర్‌కు తెలియజేశారు. గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలింపు కోసం ఎంపీ పాదయాత్రకు మద్దతు

- 26వ డివిజన్ నుంచి భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులు

జవహర్ నగర్, అక్టోబర్ 28 :(వార్త ప్రతినిధి)

దశాబ్దాలుగా జవహర్ నగర్ ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేపట్టిన జన సంకల్ప మహా పాదయాత్రకు మద్దతు వెల్లువెత్తుతోంది. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పానుగంటి బాబు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు.
బుధవారం ఘట్కేసర్ మండలంలో సాగిన పాదయాత్రలో పాల్గొన్న నేతలు “డంపింగ్ యార్డ్ ను తక్షణమే తరలించాలి, ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడొద్దు” అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ప్రజారోగ్యంతో చెలగాటం వద్దు - పానుగంటి బాబు:

ఈ సందర్భంగా పానుగంటి బాబు మాట్లాడుతూ, డంపింగ్ యార్డ్ వల్ల 26వ డివిజన్ తో పాటు పరిసర కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన



వ్యక్తం చేశారు. విపరీతమైన దుర్వాసన, భూగర్భ జల కాలుష్యం, వాయు కాలుష్యంతో చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని అన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పోరాటానికి తమ పూర్తి మద్దతు ఉంటుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి డంపింగ్ యార్డ్ ను తరలించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ఈ పాదయాత్రలో 26వ డివిజన్ బీజేపీ ముఖ్య నాయకులు, బీజేవైఎం నేతలు, యువ మోర్చా నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు తరలింపు కోసం ఈటల రాజేందర్ పాదయాత్రలో పాల్గొన్న వడ్డేపల్లి రాజేశ్వరరావు

కూకట్‌పల్లి అక్టోబర్ 28 మన మీ వార్త



జవహర్‌నగర్ డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేస్తూ మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాదయాత్ర రెండవ రోజు కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కి సంఘీభావం తెలియజేస్తూ, ఆయనతో కలిసి పాదయాత్రలో పాల్గొని డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. డంపింగ్ యార్డు కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధితుల ఆవేదనను తెలుసుకోవడంలో ఈ పాదయాత్ర కీలకంగా నిలిచింది. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా అన్నోజీగూడ, ఘట్కేసర్, యమ్నంపేట్, ఇస్మాయిల్ ఖాన్ గూడ, రాంపల్లి, కరీంగూడ, రాంపల్లి దాయారా, కీసర తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈటల రాజేందర్ కి తమ సంఘీభావాన్ని తెలియజేశారు.
ప్రజల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, స్థానికుల జీవన ప్రమాణాలకు సంబంధించిన సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజల పక్షాన నిలుస్తూ నిర్వహిస్తున్న ఈ పాదయాత్రలో వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొనడం జరిగింది.

పరకాల ఫర్టిలైజర్ వ్యాపారులు అబ్బో చాలా మోసం

- విక్రమ్ ట్రేడర్స్ వ్యాపారుల మోసం
- పరకాలలో వరి రైతుల ఆందోళన.. నకిలీ విత్తనాలతో 150 ఎకరాల్లో పంట నష్టమని ఆవేదన

పరకాల ప్రతినిధి మన మీ వార్త





హనంకొండ జిల్లా పరకాల పట్టణంలోని విక్రమ్ ట్రేడర్స్ ఎరువుల దుకాణం ముందు వరి రైతులు ఆందోళన చేపట్టారు. ఔ+ూ 44 సిద్ధి రకం వరి విత్తనాలు నకిలీవి ఇవ్వడం వల్ల తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.
శాయంపేట మండలానికి చెందిన మూడు గ్రామాలకు చెందిన రైతులు సుమారు 150 ఎకరాల్లో ఈ విత్తనాలు వేశామని, ఎకరానికి రూ. 50 వేల వరకు పెట్టుబడి పెట్టినా ఇప్పటి వరకు పంట గొలుసు కూడా వేయలేదని వాపోయారు.

నకిలీ విత్తనాలు విక్రయించిన దుకాణ యజమానిపై చర్యలు తీసుకోవాలని, నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ దుకాణం ముందు బైఠాయించి నిరసన తెలిపారు. గతంలో కూడా పరకాలలో వ్యాపారులు పత్తి విత్తనాలు మిర్చి విత్తనాలు నకిలీ తెచ్చి రైతులకు విక్రయించి చాలాసార్లు నష్టం చేశారు

పరకాల వ్యాపారులు రైతులను మోసం చేయడం వెన్నతో పెట్టిన విద్యఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పరకాల వ్యాపారులు మోసం చేయడంలో దిట్ట ఇది తెలిసిందే వెంటనే వ్యవసాయ అధికారులు స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి న్యాయం చేయాలని రైతులు కోరుతున్నారు.

బస్టాండ్ సర్కిల్‌లో కాంగ్రెస్ దిష్టిబొమ్మ దహనం..

- ఖర్గే వ్యాఖ్యలపై బీజేపీ నాయకుల ఆగ్రహం

పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా పరకాలలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారిపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పిలుపు మేరకు బుధవారం బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో పరకాల బస్టాండ్ సర్కిల్‌లో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా గాజుల నిరంజన్ మాట్లాడుతూ, దేశ ప్రధానమంత్రి పట్ల కనీస గౌరవం పాటించలేని రాజకీయ భాష ప్రజాస్వామ్య సంప్రదాయాలకు విరుద్ధమని అన్నారు. రాజకీయాల్లో విమర్శలకు అవకాశం ఉందని, అయితే అవి ప్రజా సమస్యలు, ప్రభుత్వ విధానాలకే పరిమితం కావాలని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి పట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని పేర్కొంటూ, ఖర్గే తన వ్యాఖ్యలపై బాధ్యత వహించాలని, కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.
ప్రజాస్వామ్యంలో విమర్శలు ఉండాలి.. కానీ వ్యక్తిగత అనుచిత వ్యాఖ్యలు ఉండకూడదు అని పేర్కొన్న ఆయన, రాజకీయ నాయకులు తమ మాటల్లో సంయమనం పాటించాలని సూచించారు.
ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి. జయంతి లాల్, పరకాల మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ ఆకుల శ్రీధర్, పట్టణ ప్రధాన



కార్యదర్శి సంగా పురుషోత్తం, ఉపాధ్యక్షుడు మిడిదొడ్డి నరేష్, నాయకులు వెనిశెట్టి శారద, పిట్ట కిషోర్, దంచనాదుల సత్యనారాయణ, ముత్యాల దేవేందర్, మెంతుల సురేష్, దామ సతీష్, కక్కు రాజు, సల్పల సురేష్, రంతు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ బాండ్ల ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

- నిధుల సమీకరణ, వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలి వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

నగరాభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి మున్సిపల్ బాండ్లు కీలకంగా ఉపయోగపడతాయని వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు పూనమ్ అహ్లువాలియా , సుజాత, వృద్ధిమాన్ పేర్కొన్నారు. మున్సిపల్ బాండ్ల ప్రక్రియలో భాగంగా క్రెడిట్ రేటింగ్, బ్యాంకులతో సమన్వయం తదితర అంశాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ఖర్చు చేసిన నిధులకు సంబంధించిన వివరాలను త్వరితగతిన సమర్పించాలని సూచించారు.
బుధవారం వరల్డ్ బ్యాంక్ ప్రతినిధులు వివిధ మున్సిపాలిటీల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మున్సిపల్ బాండ్ల ప్రక్రియపై సమీక్షించారు. ఈ సందర్భంగా జీడబ్ల్యూఎంసీ క్యాంపు కార్యాలయం నుంచి కమిషనర్ టి. వెంకన్న పాల్గొని, వరంగల్ నగరంలో మున్సిపల్ బాండ్లకు సంబంధించి చేపడుతున్న చర్యలు, సాధించిన పురోగతిని వివరించారు.
మున్సిపల్ బాండ్ల ద్వారా సమీకరించిన నిధులను రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, మురుగునీటి నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి వినియోగించుకోవచ్చని, తద్వారా నగరంలో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.
నగర సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని మున్సిపల్ బాండ్ల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తున్నామని కమిషనర్ టి. వెంకన్న తెలిపారు. సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమైన





చర్యలు చేపడుతూ, నిర్దేశిత గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ జనార్దన్, అకౌంట్స్ ఆఫీసర్ శివలింగం, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ప్రతిభ, సీడీఎం ఏ నుండి రవలి, తదితరులు పాల్గొన్నారు.

మన్నెగూడెం - తక్కళ్లపల్లి రోడ్డు వేయలేరా?

17 ఏళ్లుగా ఎదురు చూపులేనా?

సుమారు 4 కిలోమీటర్ల రహదారి కోసం మూడు గ్రామాల ప్రజల పదిహేను సంవత్సరాల నిరీక్షణ!

ప్రజల రాకపోకలకు కీలకమైన రహదారి..

ఏళ్ల తరబడి ఎదురుచూపులు..

పాలకులు మారినా పరిష్కారం లేని సమస్య!

మన మీ వార్త తెలంగాణ స్టేట్ కో ఆర్డినేటర్ హైదరాబాదు

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలం మన్నెగూడెం గ్రామం నుంచి కథలాపూర్ మండలం తక్కళ్లపల్లి వరకు ఉన్న సుమారు నాలుగు కిలోమీటర్ల రహదారి అభివృద్ధి కోసం స్థానిక ప్రజలు గత పదిహేడు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నామని మన్నె గూడెం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పాలకులు మారినా.. రహదారి సమస్య తీరేదెప్పుడు?

మన్నె గూడెం గ్రామ స్థానిక ప్రజలు యువత తెలిపిన వివరాల ప్రకారం, ఈ రహదారి సమస్య గత 17 సంవత్సరాలుగా కొనసాగుతోంది. ఈ కాలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే మూడు పర్యాయాలు గెలవగా, అనంతరం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే ఎన్నికయ్యారు. అయినప్పటికీ తమ ప్రాంత రహదారి సమస్యకు పూర్తి స్థాయి పరిష్కారం లభించలేదని ప్రజలు చెబుతున్నారు.

ప్రజలకు నిత్యం ఉపయోగపడే ఈ రహదారిని అభివృద్ధి చేయడానికి సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రహదారి పూర్తయితే కోరుట్ల కు సులభ ప్రయాణం!

మన్నెగూడెం--తక్కళ్లపల్లి రహదారి పూర్తి స్థాయిలో నిర్మాణమైతే మన్నెగూడెం, లింగంపేట, దేశాయిపేట గ్రామాల ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరే అవకాశం ఉంది. ముఖ్యంగా కోరుట్ల డివిజన్ కేంద్రానికి వెళ్లే ప్రజలకు ప్రయాణ సమయం తగ్గడంతో పాటు, వ్యాపార లావాదేవీలు నిర్వహించుకోవడానికి, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, ఇతర సేవలను పొందడానికి సౌకర్యంగా ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

ప్రస్తుతం ఉన్న రహదారి పరిస్థితి, అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలను బట్టి ప్రయాణ సమయం మారవచ్చు. రహదారి నిర్మాణం పూర్తయితే కోరుట్లకు సుమారు అరగంటలో చేరుకునే అవకాశం ఉంటుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల రహదారి.. మన్నె గూడెం లింగం పేట దేశాయి పేట ఈ మూడు గ్రామాల ప్రజలకు ప్రయోజనం చేకూరుతుంది

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు కేవలం ప్రయాణ సాధనాలు మాత్రమే కాదు. అవి విద్యా, వైద్యం, వ్యవసాయం, వ్యాపారం, ఉపాధి అవకాశాలను అనుసంధానించే కీలక మార్గాలు. రహదారి సౌకర్యం మెరుగుపడితే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించుకోవడం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడం, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తీసుకెళ్లడం మరింత సులభమవుతుందని అందువల్ల మన్నెగూడెం--తక్కళ్లపల్లి రహదారి సమస్యను కేవలం ఒక గ్రామానికి సంబంధించిన సమస్యగా కాకుండా, పరిసర గ్రామాల ప్రజల అభివృద్ధికి సంబంధించిన అంశంగా పరిగణించాల్సిన అవసరం ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.







అధికారుల స్పందన ఎప్పుడు?

ఈ రహదారి ఏ శాఖ పరిధిలో ఉంది? నిర్మాణానికి ఎంత నిధులు అవసరం? గతంలో ఏమైనా ప్రతిపాదనలు సిద్ధం చేశారా? నిధులు మంజూరయ్యాయా? పనులు ప్రారంభించడంలో ఏవైనా సాంకేతిక లేదా పరిపాలనా సమస్యలు ఉన్నాయా? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

రహదారి నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను పరిశీలించి, అవసరమైన నిధులు తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించి, పనులు ప్రారంభించేందుకు కార్యాచరణ ప్రకటించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజాప్రతినిధులకు గ్రామస్థుల విజ్ఞప్తి

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం పాలనలో కీలకమైన బాధ్యత. ఎన్నికల సమయంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఇచ్చే హామీలు ఆచరణలోకి రావాలని ప్రజలు ఆశిస్తారు.

మన్నెగూడెం--తక్కళ్లపల్లి రహదారి విషయంలోనూ సంబంధిత ప్రజాప్రతినిధులు, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి, నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికను ప్రజలకు తెలియజేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

ప్రజల ప్రశ్న ఒక్కటే..

"మూడు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే సుమారు నాలుగు కిలోమీటర్ల రహదారిని నిర్మించడానికి ఇంకెంతకాలం వేచి చూడాలి?"

ప్రజల ప్రయాణ కష్టాలకు పరిష్కారం చూపుతూ, మన్నెగూడెం--తక్కళ్లపల్లి రహదారి నిర్మాణానికి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తగిన చర్యలు తీసుకుంటారా? అన్నది వేచి చూడాలి.



బైరి రాజశేఖర్ యాదవ్



చెన్నమనేని కరుణాకర్ రావు

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



- ఆరోగ్యవంతమైన యువతతోనే వికసిత్ భారత్--2047 సాధ్యం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ, వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బొల్లికుంట వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని జిల్లా కలెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ సత్య శారద ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, చదువుపై దృష్టి సారించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా యువతకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన పై సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన పోటీల్లో విజేతలకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య



శారద, రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ బేతి అశోక్ బాబు, వైస్ చైర్మన్ శనబోయిన రాజ్‌కుమార్,సలహాదారులు ఈవీ శ్రీనివాసరావు, కోశాధికారి బొల్లం శివ, రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు నడెం శాంతికుమార్, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ మండల పరశురాములు, తోట సంపత్ కుమార్, మామిడాల రమేష్ బాబు, డాక్టర్ రాజ్‌కుమార్, తిరుపతిరెడ్డి, ముల్క ప్రసాద్, కళాశాల డైరెక్టర్లు సీహెచ్ వాణి, విశ్వాంబర్ రెడ్డి, అధ్యాపకులు, ఎండీ అజం, రియాజ్ తదితరులతో పాటు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, అవగాహన కల్పిస్తూ మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేస్తామని విద్యార్థిని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.

గ్రాడ్యుయేట్ ఓటు నమోదు ప్రక్రియపై యువతను చైతన్య పరుస్తున్న బి ఆర్ ఎస్ నాయకులు



పరకాల ప్రతినిధి మన మీ వార్త

భూపాలపల్లి జయశంకర్ జిల్లా రేగొండ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో రేగొండ మండలంలోని పొనగాళ్ల, కాకర్లపల్లి, కోటంచ, లింగాల గ్రామాలలో గ్రాడ్యుయేట్ ఓటర్ల ఇంటికి వెళ్లి వారికి ఓటు నమోదు ప్రక్రియ గురించి వివరించి, ఆ గ్రామాల బి.ఆర్.ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులను, సర్పంచులను కలిసి ఓటు రిజిస్ట్రేషన్ ప్రక్రియపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, బి ఆర్ ఎస్ టౌన్ అధ్యక్షులు కోలేపాక బిక్షపతి, మండల బిసి సెల్ అధ్యక్షులు బండి రమేష్, యువజన నాయకుడు బానోత్ వినోద్, పొనగాళ్ల ఉపసర్పంచ్ కుమారస్వామి, లింగాల మాజీ సర్పంచి యాప చెట్టు మహేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

వరంగల్ జిల్లాలో భూ రీసర్వే ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం అందించిన రెండు రోవర్లను జిల్లా కలెక్టర్

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత సర్వే బృందాలకు అందించారు. భూ రీసర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, భూముల కొలతల్లో ఖచ్చితత్వాన్ని పెంచేందుకు ఆధునిక సర్వే పరికరాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. రీసర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. రెండు రోవర్ల మొత్తం విలువ రూ.11.42 లక్షల విలువైన ఈ పరికరాల ద్వారా భూ రీసర్వే పనులను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుంది. ఈ రోవర్స్ పంపిణీ లో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎల్ కిషోర్ కుమార్, సహాయ సంచాలకులు సర్వే మరియు రికార్డ్స్, ఆర్డీవో సుమ,డియార్వో విజయలక్ష్మి, తహసీల్దార్లు సంబధిత సర్వేలు ఉన్నారు.





పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురి అరెస్టు

(మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 28, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



మద్యం మత్తులో పోలీసుల విధులకు ఆటంకం కలిగించిన ముగ్గురిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు 5వ టౌన్ ఎస్సై సునీల్ తెలిపారు. మంగళవారం రాత్రి 5వ టౌన్ పరిధిలోని సాయినగర్ రోడ్డు నం.3కి చెందిన శ్రావణ్, రాకేష్, రఘురాం అనే ముగ్గురు మద్యం మత్తులో న్యూసెన్స్ చేస్తున్నారని పోలీసులకు సమాచారం అందింది. పోలీసులు అక్కడికి చేరుకుని సముదాయించేందుకు ప్రయత్నించగా వారినే దుర్భాషలాడారు. అంతేగాకుండా విధులకు ఆటంకం కలిగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి రాకేష్, శ్రావణ్, రఘురాంలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

వరికోల్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహించారు



అక్టోబర్ , 28-10-2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త

హనంకొండ జిల్లా నడికూడ మండలంలోని వరికోల్ గ్రామంలో ఖమ్మం--నల్గొండ--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక నమోదు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి 100 ఓటర్ల ఇన్‌చార్జీలతో కలిసి ఇంటింటికీ వెళ్లి పట్టభద్రుల నుంచి ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫొటో, ప్రొవిజనల్ సర్టిఫికెట్లు తదితర పత్రాలను సేకరించి, మీ సేవ కేంద్రం ద్వారా ఆన్‌లైన్‌లో ఓటరు నమోదు దరఖాస్తులు చేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మురాల భుజంగరావు, గ్రామ ఇన్‌చార్జి మల్లికార్జున్ పులిగిల్ల, గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి రామంచ రాజేందర్, ఓటరు నమోదు ఇన్‌చార్జీలు మురాల రవీందర్, పర్ష శ్రీధర్, రామంచ నరేష్, ఆరె రాజు, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పట్టభద్రులందరూ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతున్నాం.

పట్టబద్రుల ఓటు హక్కు నమోదు కోసం ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ కులను పరకాల ప్రాంత ప్రజలందరూ వినియోగించుకోవాలి

- కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఒంటేరు శ్రావణ్ కుమార్

అక్టోబర్ 28,10, 2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ పరకాల పట్టణ కేంద్రంలోని క్యాంప్ ఆఫీస్ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటును అప్లై చేసుకోవడానికి పరకాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నియోజకవర్గ కోఆర్డినేటర్ చందుపట్ల రాజిరెడ్డి ఆధ్వర్యంలో రెండు హెల్ప్ డెస్క్ లను పెట్టడం జరిగింది.కావున పరకాల ప్రాంత ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని వినియోగించుకొని పట్టభద్రుల ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరుకుంటున్నాం.

మృతులే కుటుంబానికి సంతాపం వ్యక్తం చేశారు

అక్టోబర్ 29,10,2026 పరకాల ప్రతినిధి మన మీ వార్త



హనంకొండ జిల్లా పరకాల మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డులో స్వోరోస్ నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు,



మదర్ థెరిసా సేవా సంస్థ వ్యవస్థాపకుడు బొచ్చు చిన్ని కృష్ణ మాతృమూర్తి నర్సమ్మ నిన్నటి రోజు మధ్యాహ్నం అకాల మరణం చెందగా, ఈరోజు ఉదయం బొచ్చు నర్సమ్మ గారి పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలువేసి, నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరిచిన టిపిసిసి ఏస్సి సెల్ రాష్ట్ర కమిటీ వైస్ -చైర్మన్ డాక్టర్. మడికొండ శ్రీను, స్థానిక కౌన్సిలర్ బొచ్చు శ్యామల -బాబురావు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, నాయకులు బొచ్చు మోహన్, బొచ్చు బాబు, బొచ్చు భాస్కర్, బొచ్చు జెమిని రమేష్, బొచ్చు అనిల్, బొచ్చు కరుణాకర్, బొచ్చు వెంకటేష్, బొచ్చు వినయ్, ఒంటెరు గోపి, బొచ్చు రవి కుమార్, బొచ్చు సాగర్, మంద ఆనంద్ కుమార్, చెల్పూర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇర్షాద్ ఖాన్

- ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్ష





ఉప్పల్, అక్టోబర్ 28 (మన మీ వార్త):

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి బీరప్పగడ్డ డివిజన్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ వ్యక్తిగతంగా కలిసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి మరింతగా సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.తాను గాడ్‌ఫాదర్‌గా భావించే పొంగులేటి శ్రీనివాస రెడ్డి పట్ల తనకున్న గౌరవం, అభిమానం, ఆత్మీయతను ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ వ్యక్తం చేశారు. మంత్రి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటూ ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ఎన్ఐటీ సాంకేతిక సహకారం

- జీడబ్ల్యూఎంసీ--ఎన్ఐటీ వరంగల్ మధ్య కీలక ఒప్పందం..

- పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఆధునిక పట్టణ సేవలకు ప్రాధాన్యం

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.





వరంగల్ నగరాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, మెరుగైన మౌలిక సదుపాయాలతో, సుస్థిర పట్టణంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) వరంగల్ మధ్య అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదిరింది. హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ సమక్షంలో బుధవారం ఎన్ఐటీ వరంగల్ అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న, ఎన్ఐటీ వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కలిసి ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ద్వారా ఎన్ఐటీ వరంగల్‌లోని విద్యా, పరిశోధన, సాంకేతిక నైపుణ్యాలను నగర అభివృద్ధి కార్యక్రమాలకు అనుసంధానం చేయనున్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఘన వ్యర్థాల నిర్వహణ, స్మార్ట్ పట్టణ ప్రణాళిక, పర్యావరణహిత అభివృద్ధి వంటి రంగాల్లో సాంకేతిక సలహాలు, వినూత్న పరిష్కారాలను అన్వేషించనున్నారు. జీడబ్ల్యూఎంసీ ఇంజినీర్లు, వివిధ విభాగాల అధికారులకు ప్రత్యేక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు అర్హులైన ఉద్యోగులకు ఉన్నత విద్యావకాశాలను పరిశీలించనున్నారు.

జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్ మాట్లాడుతూ, నగరాభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధన, నిపుణుల సూచనలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రముఖ విద్యాసంస్థల పరిజ్ఞానాన్ని పట్టణ పరిపాలనతో అనుసంధానం చేయడం ద్వారా నగర సమస్యలకు ఆచరణాత్మక పరిష్కారాలను కనుగొనవచ్చన్నారు. ఈ భాగస్వామ్యాన్ని సమర్థంగా వినియోగించుకొని మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు మరింత నాణ్యమైన పౌర సేవలు అందించే దిశగా కృషి చేయాలని సూచించారు.

వరంగల్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి మాట్లాడుతూ, విద్యాసంస్థలు, పట్టణ స్థానిక సంస్థల మధ్య సమన్వయం బలోపేతం కావడం ద్వారా నగర అభివృద్ధికి అవసరమైన వినూత్న పరిష్కారాలను రూపొందించవచ్చని అన్నారు. ప్రత్యేక స్వల్పకాలిక కోర్సులు, సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు, పరిశోధన ఆధారిత పరిష్కారాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న మాట్లాడుతూ, ఎన్ఐటీ వరంగల్‌తో కుదిరిన ఈ ఒప్పందం నగర అభివృద్ధికి సాంకేతికంగా మరింత బలాన్ని చేకూరుస్తుందని తెలిపారు. నగరంలో ఎదురయ్యే పట్టణ సమస్యలకు శాస్త్రీయ, సాంకేతిక పరిష్కారాలను అన్వేషించేందుకు ఈ భాగస్వామ్యం ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ ఇంజినీర్లు, అధికారులు, సిబ్బందికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పనితీరును మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. ఎన్ఐటీ నిపుణుల సలహాలు, పరిశోధన ఫలితాలను అభివృద్ధి కార్యక్రమాల్లో వినియోగించుకొని, పనుల నాణ్యతను పెంచుతూ పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎన్ఐటీ వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రతీష్ కుమార్ కూడా ఈ భాగస్వామ్యాన్ని స్వాగతించారు.

జీడబ్ల్యూఎంసీ పరిపాలనా అనుభవం, ఎన్ఐటీ వరంగల్ సాంకేతిక నైపుణ్యం కలిసివచ్చే ఈ భాగస్వామ్యం నగర మౌలిక సదుపాయాల బలోపేతం, ఉద్యోగుల సామర్థ్య పెంపు, సమర్థవంతమైన పట్టణ నిర్వహణకు దోహదపడనుంది. పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం, ప్రజా అవసరాలను సమన్వయం చేస్తూ వరంగల్ నగరాన్ని సుస్థిర అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ఈ ఒప్పందం కీలక అడుగుగా నిలవనుంది. ఎన్ఐటీ సివిల్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. శంకర్, ప్రొఫెసర్ ఎం. శశి ఈ ఒప్పందం రూపకల్పన, సమన్వయంలో కీలక పాత్ర పోషించారు.

ఈ సమావేశంలో జీడబ్ల్యూఎంసీ సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్ సీఎంహెచ్ డాక్టర్ రాజారెడ్డి ఎగ్జామినర్ ఆఫ్ అకౌంటెంట్ జనార్దన్, అకౌంట్స్ ఆఫీసర్ శివ లింగం అన్ని విభాగాల అధికారులు ఎన్ఐటీ వరంగల్ విభాగాధిపతులు, డీన్లు, సీనియర్ విద్యా, పరిపాలనా అధికారులు, జీడబ్ల్యూఎంసీ వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మరణించిన జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలబడడం అభినందనీయం..

- డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్

- జర్నలిస్టులు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలి, కష్టకాలంలో ఐక్యంగా ఉండాలి.

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



1 లక్ష 77 వేల రూపాయల ఆర్థిక సహాయం, గ్రామ ప్రజలు, మిత్రులు, జర్నలిస్టులతో కలిసి కుటుంబ సభ్యులకు అందజేసిన :: డిపిఆర్ఓ పి.రాజేంద్రప్రసాద్. విధి నిర్వహణలో లేదా ఆకస్మికంగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు తోటి జర్నలిస్టులు, గ్రామ ప్రజలు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని జిల్లా పౌర సంబంధాల అధికారి పి. రాజేంద్రప్రసాద్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో గంట్లకుంట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ చింతల ఐలయ్య గారు ఈ మధ్యనే మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి గ్రామ ప్రజలు, తోటి జర్నలిస్టులు, మిత్రులు, సంఘాలు, వాట్సాప్ గ్రూపుల సభ్యులు అందరూ కలిసి సేకరించిన రూ. 1,77/- (ఒక లక్షా డెబ్భై ఏడు వేల రూపాయల) ఆర్థిక సహాయాన్ని స్థానిక సర్పంచ్ పాయిలి యాక లక్ష్మి జర్నలిస్టులు, గ్రామస్తులచే బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

1. బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ -- రూ.46,000/-

2. ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ -- రూ.10,500/-
3. ఖాజా 2007--08 బ్యాచ్ మిత్రులు -- రూ.36,000/-
4. గంట్లకుంట సూపర్ కింగ్స్ వాట్సాప్ గ్రూప్ సభ్యులు -- రూ.22,500/-
5. పెద్దవంగర జర్నలిస్టులు -- రూ.38,500/-
6. గంట్లకుంట 7వ తరగతి మిత్రులు -- రూ.23,700/-

ఈ సందర్భంగా డిపిఆర్ఓ పి. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ..

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని, యువత , ప్రజలు విలువలతో కూడిన మెరుగైన సమాజ స్థాపన కోసం ఉపయోగపడే మంచి వార్తలు సేకరించి ప్రజలకు అందించాలన్నారు,

ప్రస్తుత సమాజంలో మానవ సంబంధాలకు విలువలు లేకుండా పోతున్నాయని అలాంటి ఈ రోజులలో మరణించిన జర్నలిస్టు కుటుంబానికి గ్రామ ప్రజలు, మిత్రులు, జర్నలిస్టులు కలిసి సహాయం చేయడం ఎంతో అభినందనీయమని ప్రతి ఒక్కరూ సమాజంలో ఇలాంటి కార్యక్రమాలలో పాల్గొని ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వ సూచనల ప్రకారం జిల్లాలోని ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కోసం జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ గారు ప్రత్యేక చొరవ తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

కష్టకాలంలో ఉన్న కుటుంబానికి ఈ ఆర్థిక సాయం కొంతైనా ఊరటనిస్తుందని, జర్నలిస్టు సంఘాలు, గ్రామస్థుల ఐక్యత ఇలాంటి సామాజిక కార్యక్రమాల ద్వారా చాటుకోవడం గొప్ప విషయమని కొనియాడారు. భవిష్యత్తులోనూ ఆ కుటుంబానికి అన్ని విధాలా తగిన సహకారం అందిస్తామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు రామ్మూర్తి,సదానందం,బుచ్చన్న, బాలాజీ, సతీష్, రత్నాకర్ రెడ్డి, రాజు, సమ్మయ్య,శ్రీకాంత్, గ్రామస్తులు రాజు, సోమన్న, సతీష్, అశోక్, శ్రీనాథ్, ప్రవీణ్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీఎం, రూరల్ ఎమ్మెల్యేల చేతగాని తనం వల్లే ఆర్ వోబి పనులు ఆలస్యం

మన మీ వార్త న్యూస్) : అక్టోబర్ 28, (నిజామాబాద్ జిల్లా ప్రతినిధి):-



ముఖ్యమంత్రి , రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి చేతగానితనం వల్లనే నిజామాబాద్‌లో రైల్వే ఓవర్ బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి విమర్శించారు. బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేంలో బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి తమ ఎంపీ ధర్మపురి అర్వింద్ గురించి నోటికొచ్చినట్లు పిచ్చిపిచ్చిగా మాట్లాడితే ఖబర్దార్ అని అన్నారు. ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి, పెండింగ్ నిధులు విడుదల చేయాలని ఎంపీ అర్వింద్ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన తర్వాత రూ. 9 కోట్లు రిలీజ్ చేయాలని ఫైనాన్స్ డిపార్ట్ మెంట్ కు పంపిస్తే ఫైల్ ఇంకా పెండింగ్ లో ఉంచి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతోనే అర్వింద్ భిక్షాటన చేశారని ఆ భిక్షాటన చేసింది కూడా మీ చేతగాని ముఖ్యమంత్రికే ఇవ్వడానికేనని అన్నారు. నీలాగా ఇటుక బట్టీలు, మొరం క్వారీలు, ఇసుక క్వారీల వద్ద వసూళ్లు చేయడానికి అడుక్కుంటలేడని భూపతిరెడ్డి ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. నువ్వు చేసిన నిరాధార ఆరోపణలపై నీ సవాల్‌ను స్వీకరిస్తున్నా. బహిరంగ చర్చకు ఎక్కడికి వస్తావో చెప్పు ప్రెస్ క్లబ్‌కు వస్తావా లేక రైల్వే బ్రిడ్జి వద్దకే వస్తావా లేదా కేంద్ర ప్రభుత్వం రైల్వే బ్రిడ్జి పనులను ఆపిందని రుజువు చేసే డాక్యుమెంట్లు తీసుకొనిరా అని సవాల్ విసిరారు. నీ అవినీతి చరిత్ర మీ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మండల అధ్యక్షులను అడిగితే పూసగుచ్చినట్లు చెబుతారన్నారు. సొసైటీ చైర్మన్ పదవులను రూ. 15 లక్షలకు అమ్ముకున్నావని, డబ్బులిచ్చిన వారికే పార్టీ పదవులు కట్టబెడుతున్నావని మీ సొంత పార్టీ కార్యకర్తలే బహిరంగంగా చెబుతున్నారన్నారు. నీ పేరు చెప్పుకుని మీ కార్యకర్తలు ఇటుక బట్టీల దగ్గర ఒక్కో ఇటుకకు రెండు రూపాయలు, ఒక్కో మొరం లారీకి వెయ్యి రూపాయలు, ఇసుక లారీకి ఐదు వేల రూపాయలు లెక్కన వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. తెలంగాణలోని 119 మంది ఎమ్మెల్యేలలో అత్యంత చెత్త, అవినీతిమయ, వరస్ట్ శాసనసభ్యుడివి నువ్వే భూపతిరెడ్డి అని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో దంపల్లి జ్యోతి, ఎర్రం సుదీర్, పద్మరెడ్డి, బొబ్బిలి వేణు, అమంద్ విజయ్ కృష్ణ, ఇప్పాకాయల కిషోర్, చింతకాయల రాజేందర్, బద్దం కిషన్, మల్లేష్ యాదవ్, పురుషోత్తం, జగదీష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు నియోజకవర్గం చింతల్ లో ప్రారంభమైన పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం.

- ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

-నిరుద్యోగులను వంచించిన కాంగ్రెస్.. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యం
-కాంగ్రెస్ వైఫల్యాలపై పట్టభద్రుల ఆగ్రహం.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి మద్దతు పలకడం ఖాయం
వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పట్టభద్రుల ఓటర్ల నమోదు కార్యక్రమం 36వ డివిజన్ చింతల్ ప్రాంతంలో ఈరోజు ప్రారంభమైంది. బీజేపీ జిల్లా నాయకులు ఆడెపు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. వరంగల్--ఖమ్మం--నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన ప్రతి పట్టభద్రునిచే ఓటు నమోదు చేయించే ప్రక్రియను ఆయన ప్రారంభించారు.





ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ, రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు కీలక పాత్ర పోషించాల్సి ఉందన్నారు. నిరుద్యోగ, విద్యావంతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న భారతీయ జనతా పార్టీకి మేధావులు, పట్టభద్రుల మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటును నమోదు చేసుకోవాలని కోరారు. అనంతరం బీజేపీ నాయకులు ఆడెపు వెంకటేష్ మాట్లాడుతూ, తూర్పు నియోజకవర్గ పరిధిలోని డివిజన్లోని ప్రతి బూత్ లో పట్టభద్రులను కలిసి ఓటరు నమోదుపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈసారి ఎన్నికల్లో నియోజకవర్గంలోని పట్టభద్రులంతా బీజేపీకి మద్దతుగా నిలిచేందుకు సిద్ధంగా ఉన్నారని, పార్టీ విజయానికి శ్రేణులన్నీ సమన్వయంతో కృషి చేస్తాయని స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో శివనగర్ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, మండల బిజెపి నాయకులు శామకూరి నవీన్, దుస్స శ్రీధర్, కందుకూరి విజయ్ కుమార్, డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జనాభా గణన 2027ను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

తహసీల్దారులు, ఎంపీడీవోలు
మున్సిపల్ కమిషనర్లకు ఆదేశం
కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి జిల్లాలో జనాభా గణన 2027 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జనాభా గణన నిర్వహణకు సంబంధించి తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన ద్వారా సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిబంధనల ప్రకారం సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు. జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై అధికారులకు పూర్తి అవగాహన ఉండాలని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జనాభా గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు జనాభా గణన 2027లో భాగంగా రెండో దశ జనాభా లెక్కింపునకు సంబంధించి రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో మాస్టర్ శిక్షకులు డాక్టర్ భుక్య రవి కుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, నమోదు విధానం, సాంకేతిక అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), విక్టర్ ,జిల్లా రెవెన్యూ అధికారి.పాండు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్, రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, సంబంధిత అధికారులు, జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపాలిటీలకు చెందిన తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





రైతుల ఆదాయ వృద్ధికి ఎఫ్‌పీఓల ఏర్పాటు కీలకం

క్యాసంపల్లి రైతు వేదికలో 'కేతి బచావో' కార్యక్రమంపై అవగాహన
రైతులు సంఘటితంగా ముందుకు సాగాలి..
ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కామారెడ్డి : రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతుల ఆదాయ వృద్ధే లక్ష్యంగా ఎఫ్‌పీఓ (ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్) గ్రూపుల ఏర్పాటు, వాటి ప్రాముఖ్యతపై కామారెడ్డి మండలం క్యాసంపల్లి రైతు వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 'కేతి బచావో' కార్యక్రమం గురించి రైతులకు వివరించి, సంఘటిత వ్యవసాయం ద్వారా కలిగే ప్రయోజ నాలపై అవగాహన కల్పించారు.

ఎఫ్‌పీఓల ఏర్పాటుతో
మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు

రైతులు ఎఫ్‌పీఓ గ్రూపులుగా ఏర్పడి సంఘటితంగా వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించవచ్చని కార్యక్రమంలో వివరించారు. రైతులంతా ఒకే వేదికపైకి వచ్చి తమ వ్యవసాయ ఉత్పత్తులను సమర్థవంతంగా మార్కెటింగ్ చేసుకోవడం, మార్కెట్ అవకాశాలను వినియోగించుకోవడం ద్వారా ఆదాయ వృద్ధికి మార్గాలు ఏర్పడతాయని తెలిపారు. ఎఫ్‌పీఓల ఏర్పాటు వల్ల రైతుల మధ్య సమన్వయం పెరగడంతో పాటు, వ్యవసాయ రంగంలో ఎదురయ్యే సమస్యలను సమిష్టిగా చర్చించి పరిష్కార మార్గాలను అన్వేషించవచ్చని పేర్కొన్నారు.

'కేతి బచావో'పై రైతులకు అవగాహన

వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించిన అంశాలను వివరిస్తూ 'కేతి బచావో' కార్యక్రమం ఉద్దేశాలను అధికారులు రైతులకు తెలియజేశారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి సాధించేందుకు రైతులు నూతన ఆలోచనలతో ముందుకు సాగాలని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు ఇటువంటి అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడం ద్వారా వ్యవసాయానికి సంబంధించిన పలు అంశాలపై స్పష్టత పొందవచ్చని తెలిపారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

రైతుల ఆదాయ వృద్ధి, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్, సంఘటితంగా వ్యవసాయ కార్యకలాపాలు నిర్వహించడం వంటి అంశాలపై కార్యక్రమంలో చర్చించారు. రైతులందరూ ఎఫ్‌పీఓల ప్రాముఖ్యతను గుర్తించి, వాటి ఏర్పాటుకు ముందుకు రావాలని అధికారులు సూచించారు. వ్యవసాయ శాఖ ద్వారా అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, సేవల గురించి తెలుసుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో డాట్ సెంటర్ శాస్త్రవేత్త రేవంత్, ఏడీఏ కె. అపర్ణ, ఎంఏఓ ఎం. పవన్, ఏఈఓ ఎం. తేజస్విని, రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు ఎఫ్‌పీఓ గ్రూపుల ఏర్పాటు, వాటి లక్ష్యాలు, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు.



రోడ్డు భద్రతపై కలెక్టర్ అధ్యక్షతన డీఆర్ఎస్‌సీ సమావేశం

కామారెడ్డి ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161పై అక్రమ ధాబాల తొలగింపునకు నిర్ణయం -- రహదారి భద్రతకు పోలీసుల సహకారం జిల్లా రోడ్డు భద్రతా కమిటీ (డీఆర్ఎస్‌సీ) సమావేశం నేడు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ, జిల్లా అటవీ అధికారి (డీఎఫ్ఓ)తో పాట సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణ, రహదారులపై ఆక్రమణల తొలగింపు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. జాతీయ రహదారులపై అక్రమ ధాబాల తొలగింపు ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్-161 జాతీయ రహదారుల వెంట ఉన్న అక్రమ ధాబాలు, ఇతర ఆక్రమణలను గుర్తించి తొలగించాలని సమావేశంలో నిర్ణయించారు. సరైన అప్రోచ్ రోడ్డు సదుపాయం లేని ధాబాలకు కొత్తగా ఎలాంటి అనుమతులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. రహదారులపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా, ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఆక్రమణల తొలగింపునకు పోలీసుల సహకారం రహదారుల వెంట ఉన్న ఆక్రమణలను తొలగించే కార్యక్రమంలో పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఆక్రమణల తొలగింపు సమయంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.ప్రమాద బాధితులకు సహాయం చేస్తే రూ.25 వేల ప్రోత్సాహకం రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులను ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడేందుకు సహకరించే వారికి రహ్‌వీర్ పథకం కింద రూ.25,000 ప్రోత్సాహక బహుమతి అందజేస్తున్నట్లు జిల్లా రవాణా అధికారి (డీటీఓ) సమావేశంలో వివరించారు. ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడంలో ప్రజలు ముందుకు రావాలని సూచించారు.

ఓవర్‌లోడ్ ఆటోలపై కేసులు....!

ఆటోల్లో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకునే వాహనాలపై కేసులు నమోదు చేస్తున్నట్లు డీటీఓ తెలిపారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నిబంధనలను ఉల్లంఘించే వాహనాలపై తనిఖీలు, చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, నిబంధనల అమలులో నిర్లక్ష్యం వహించకుండా ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో చర్చించారు.



హనుమకొండ భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి
- ఎన్ హెచ్ 163జి భూసేకరణపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ఎన్ హెచ్ 163జి పరకాల పరిధిలో మిగిలి ఉన్న భూసేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరకాల పరిధిలో 163 జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉన్న అంశాలపై ఎన్ హెచ్, రెవెన్యూ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... భూసేకరణకు సంబంధించిన పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించి, ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఎన్ హెచ్ పీడీ భరద్వాజ్ , మేనేజర్ లింగయ్య, పరకాల ఆర్డీవో డీఎస్ వెంకన్న, పరకాల, శాయంపేట, దామెర తహసీల్దార్లు విజయలక్ష్మి, ప్రవీణ్ కుమార్, జ్యోతి వరలక్ష్మి దేవి , భూసేకరణ విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అర్నబ్ తుఫాన్ నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులకు మంత్రి సీతక్క కీలక ఆదేశాలు

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలి



మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.

ములుగు: అర్నబ్ తుఫాన్ ప్రభావంతో భారీ ఈదురుగాలులు వీచే అవకాశం ఉన్న నేపథ్యంలో ములుగు జిల్లా అధికారులను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క గారు అప్రమత్తం చేశారు. ప్రజలు తగిన జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ప్రజలకు అవసరమైన సూచనలు అందిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈదురుగాలుల సమయంలో ప్రజలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు తక్షణమే స్పందించి ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని మంత్రి సీతక్క అధికారులకు సూచించారు.

జనగామధాన్యం కొనుగోలు కేంద్రం పర్యవేక్షణ

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్

మన మీ వార్త అక్టోబర్ 28 వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.



జిల్లాలోని రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్‌షాలోమ్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు



కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, తదితరాల గురించి ఆరా తీశారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం కాంటా అవ్వగానే ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించాలని, ఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు. అనంతరం కొనుగోలుకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేసి, సంబంధిత సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ పరిశీలనలో సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులను కాపాడితే రూ.25 వేల బహుమతి

'రహవీర్' పీఎం రహత్ పథకాలపై కలెక్టర్ సమీక్ష

కామారెడ్డి : రహదారి ప్రమాదాల్లో గాయపడిన వారికి సకాలంలో వైద్యం అందించి ప్రాణాలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'రహవీర్ మరియు పీఎం రహత్ పథకాలను జిల్లాలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు . కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఆశిష్ సంగవాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ విక్టర్ పథకాల అమలు తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదం జరిగిన వెంటనే ప్రజలు స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ప్రమాద బాధితులను 'గోల్డెన్ అవర్'లోపు ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడిన వారికి కేంద్ర ప్రభుత్వం తరపున రూ.25,000 నగదు బహుమతి అందజేస్తామని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ.1.5 లక్షల వరకు ఉచిత (క్యాష్‌లెస్) వైద్యం అందించే పీఎం రహత్ పథకం అమలులో ఉందని వెల్లడించారు.
ముఖ్య ప్రయోజనాలు

ప్రభుత్వ లేదా గుర్తింపు పొందిన ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స

ప్రమాదం జరిగిన తేదీ నుండి 7 రోజుల వరకు ఉచిత వైద్యం
గరిష్టంగా 1.5 లక్షల వరకు వైద్య ఖర్చులు భరిస్తారు.

ఆపరేషన్ సిందూర్ తర్వాత.. పాక్‌కు భారత్ ఆహ్వానం!



దిల్లీ: భారత్--పాకిస్థాన్ మధ్య సంబంధాలు తీవ్ర ఉద్రిక్తతలతో కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. దిల్లీలో నవంబర్ 20 నుంచి 22 వరకు జరగనున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్‌కు హాజరుకావాలని పాకిస్థాన్‌ను భారత్ ఆహ్వానించింది. ఆ దేశ జాతీయ వారసత్వ, సాంస్కృతిక శాఖ మంత్రి ఔరంగజేబ్ ఖాన్ చిచీని ఈ సదస్సుకు ఆహ్వానించినట్లు భారత దౌత్య వర్గాలు వెల్లడించాయి. ఎస్‌సీఓలోని పది సభ్య దేశాలకూ ఆహ్వానాలు పంపినట్లు తెలిపాయి. పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో ఇరు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌కు భారత్ ఆహ్వానం పంపడం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే, ఈ ఆహ్వానం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల్లో మార్పునకు సంకేతమా అనే అంశంపై స్పష్టత రావాల్సి ఉంది.

18 నెలల తర్వాత కీలక పరిణామం

2025 ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి అనంతరం భారత్--పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చాయి. అదే ఏడాది మేలో భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ పరిణామాల తర్వాత ఒక సీనియర్ పాకిస్థాన్ మంత్రిని భారత్‌లో జరిగే సదస్సుకు ఆహ్వానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. గతంలో 2023లో గోవాలో జరిగిన ఎస్‌సీఓ విదేశాంగ మంత్రుల సమావేశానికి అప్పటి పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో జర్దారీ హాజరయ్యారు. తాజా సదస్సుకు పాక్ మంత్రి హాజరైతే, భారత్‌లో ఆయన పర్యటన ఇరు దేశాల సంబంధాల నేపథ్యంలో ప్రత్యేక ప్రాధాన్యం పొందనుంది.

ఉగ్రవాదంపై ద్వంద్వ వైఖరి వద్దు

అక్టోబర్ 20న తజికిస్థాన్ రాజధాని దుషాన్బేలో జరిగిన ఎస్‌సీఓ ప్రభుత్వాధినేతల మండలి సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్‌ను ప్రకటించినట్లు సమాచారం. సభ్య దేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర అవగాహనను పెంపొందించడం ఈ వేదిక ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇదే సందర్భంగా ఉగ్రవాదంపై సభ్య దేశాలు దృఢమైన, స్థిరమైన వైఖరిని అవలంబించాలని రాజ్‌నాథ్ సింగ్ పిలుపునిచ్చారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే విషయంలో ద్వంద్వ ప్రమాణాలకు తావుండకూడదని స్పష్టం చేశారు. ఉగ్రవాదులకు ఆర్థిక సహాయం అందించే, మద్దతు ఇచ్చే, ఆశ్రయం కల్పించే వారిపై కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఉగ్రవాద వ్యవస్థను సమష్టిగా ఎదుర్కోవాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు.

ఎస్‌సీఓలో పది సభ్య దేశాలు

షాంఘై సహకార సంస్థలో భారత్, పాకిస్థాన్, చైనా, రష్యా, ఇరాన్, బెలారస్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి. భారత్ 2017లో ఈ సంస్థలో పూర్తి స్థాయి సభ్యత్వం పొందింది. ఆఫ్ఘనిస్థాన్, మంగోలియా పరిశీలక దేశాలుగా కొనసాగుతున్నాయి. ఇతర దేశాలు సంభాషణ భాగస్వాములుగా సంస్థతో అనుబంధాన్ని కలిగి ఉన్నాయి. సభ్య దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక, భద్రతా, సాంస్కృతిక సహకారాన్ని పెంపొందించడం ఎస్‌సీఓ ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలో దిల్లీలో జరగనున్న సివిలైజేషన్ డైలాగ్ ఫోరమ్‌కు ప్రాధాన్యం ఏర్పడింది.

ఆపరేషన్ సిందూర్‌తో క్షీణించిన సంబంధాలు

2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి జరిగింది. ఈ ఘటనకు ప్రతిస్పందనగా మే 7న భారత్ ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలే లక్ష్యంగా ఈ సైనిక చర్య చేపట్టినట్లు భారత్ ప్రకటించింది. ఆ తర్వాత ఇరు దేశాల మధ్య సైనిక ఉద్రిక్తతలు పెరిగాయి. మే 10న కాల్పుల విరమణపై అవగాహన కుదరడంతో పరిస్థితులు కొంతవరకు సద్దుమణిగాయి. అయినప్పటికీ ద్వైపాక్షిక సంబంధాల్లో సాధారణ స్థితి పూర్తిస్థాయిలో నెలకొనలేదు. మరోవైపు, జమ్ముకశ్మీర్ అంశాన్ని పాకిస్థాన్ అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావిస్తూ భారత్‌పై ఆరోపణలు చేస్తోంది. ఈ ఆరోపణలను భారత్ ఖండిస్తోంది. జమ్ముకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని స్పష్టం చేస్తోంది. ఈ పరిస్థితుల్లో దిల్లీలో జరగనున్న ఎస్‌సీఓ సదస్సుకు పాకిస్థాన్‌కు ఆహ్వానం అందడం దౌత్యపరంగా ఆసక్తిని రేకెత్తిస్తోంది. అయితే, ఈ పరిణామం ఇరు దేశాల మధ్య సంబంధాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందన్నది వేచి చూడాలి.

బ్యాలెట్ పద్ధతిలోనూ కాంగ్రెస్‌కు తప్పని ఓటమి

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో జరిగిన శాసనమండలి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పరాజయంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పద్ధతిని అమలు చేయాలంటూ ప్రతిపక్షాలు చేస్తున్న డిమాండ్లను ప్రస్తావిస్తూ కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పటికీ కాంగ్రెస్‌కు ఆశించిన ఫలితాలు దక్కలేదన్నట్లుగా ఎద్దేవా చేశారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి వ్యాఖ్యలు చేశారు. నాలుగు ప్రధాన రాష్ట్రాల్లో శాసనమండలి స్థానాలకు జరిగిన ఎన్నికలను ప్రస్తావించిన మోదీ.. ఎన్నికల విధానంపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రశ్నించారు. ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలో జరిగినా కాంగ్రెస్ విజయాలు సాధించలేకపోయిందనే అంశాన్ని తన వ్యాఖ్యల్లో ప్రస్తావించారు. కాంగ్రెస్ ఎన్ని ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధించిందో ఊహించాలంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించినట్లు సమాచారం.

నాలుగు రాష్ట్రాల్లో 28 స్థానాలకు ఎన్నికలు

ఉత్తరప్రదేశ్, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల్లో మొత్తం

28 శాసనమండలి స్థానాలకు ఎన్నికలు జరిగినట్లు మోదీ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఎన్నికలు బ్యాలెట్ పద్ధతిలోనే జరిగాయని గుర్తుచేస్తూ ప్రతిపక్షాల వాదనలను ప్రస్తావించారు. ఎన్నికల నిర్వహణ విధానంపై కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు వ్యక్తం చేస్తున్న అభ్యంతరాల నేపథ్యంలో ఆయన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

ఎన్నికల విధానంపై రాజకీయ వాగ్వాదం

దేశంలో ఎన్నికల నిర్వహణ, ఓటింగ్ విధానాలపై అధికార, ప్రతిపక్షాల మధ్య కొంతకాలంగా రాజకీయ చర్చ కొనసాగుతోంది. ఎన్నికల్లో పారదర్శకత, ఓటర్ల విశ్వాసం వంటి అంశాలను ప్రతిపక్షాలు ప్రస్తావిస్తుండగా, ఎన్నికల ప్రక్రియపై వస్తున్న విమర్శలను అధికార పక్ష నేతలు ఖండిస్తున్నారు. ఈ నేపథ్యంలో శాసనమండలి ఎన్నికల ఫలితాలను ప్రస్తావిస్తూ మోదీ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. కాంగ్రెస్ ఎన్నికల విజయాలపై ఆయన వ్యంగ్యంగా స్పందించడం ద్వారా ప్రతిపక్షాల విమర్శలకు రాజకీయంగా సమాధానం ఇచ్చే ప్రయత్నం చేశారు.

కాంగ్రెస్ స్పందనపై ఆసక్తి

ప్రధాని మోదీ వ్యాఖ్యలతో ఎన్నికల విధానం, ఫలితాల అంశాలు మరోసారి రాజకీయ చర్చలోకి వచ్చాయి. బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరిగినప్పటికీ కాంగ్రెస్ పరాజయం పాలైందన్న మోదీ విమర్శలు అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధానికి మరింత ఆజ్యం పోసే అవకాశం ఉంది. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ పార్టీ స్పందన, తదుపరి రాజకీయ పరిణామాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.

ఓటరు జాబితాలో పేరున్నవారికి మళ్లీ ఫారం-6 ఎందుకు?

న్యూఢిల్లీ: ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఇప్పటికే ఓటర్లుగా నమోదైనవారిని మళ్లీ ఫారం-6 సమర్పించాలని ఎందుకు కోరుతున్నారని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. ముసాయిదా ఓటరు జాబితాలో పేర్లు గల్లంతైనవారు తిరిగి తమ పేర్లను చేర్చుకోవడానికి అనుసరించాల్సిన విధానంపై కీలక సందేహాలు వ్యక్తం చేసింది. ఫారం-6 సాధారణంగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునేవారి కోసం ఉద్దేశించినదని గుర్తుచేసింది. చిరునామా మార్పు వంటి సందర్భాల్లో ఫారం-8 వినియోగాన్ని కూడా ధర్మాసనం ప్రస్తావించింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి, జస్టిస్ వి. మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ అంశంపై విచారణ చేపట్టింది. ఎస్ఐఆర్ సమయం లో ఓటర్లకు జారీ చేస్తున్న నోటీసుల్లో పారదర్శకత లేదంటూ దాఖలైన పిటిషన్లను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. ఓటు హక్కు విషయంలో అధికారులు అనుసరించే విధానాలు స్పష్టంగా ఉండాలని, ఇప్పటికే ఓటర్లుగా నమోదైనవారికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించాలని సూచించింది.

ఫారం-6పై సీజేఐ కీలక ప్రశ్న

ఇప్పటికే ఓటరుగా నమోదైన వ్యక్తి పేరు ముసాయిదా జాబితాలో లేకపోతే, అతడిని కొత్త ఓటరుగా పరిగణించి ఫారం-6 సమర్పించాలని కోరడం సరైన విధానమేనా అని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ప్రశ్నించారు. చిరునామా మారినప్పుడు ఫారం-8 ద్వారా వివరాలను సవరించుకునే అవకాశం ఉన్న విషయాన్ని గుర్తుచేశారు. ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారిన ఓటరు తన పాత ఓటరు వివరాలు, పోలింగ్ బూత్ సమాచారం ఆధారంగా కొత్త చిరునామాను నమోదు చేసుకునే అవకాశం ఉండాలని ధర్మాసనం అభిప్రాయపడింది. ఇప్పటికే ఓటు హక్కు కలిగినవారిని కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వ్యక్తుల మాదిరిగా పరిగణించడం వల్ల అనవసరమైన ఇబ్బందులు తలెత్తవచ్చని పేర్కొంది. మరో న్యాయమూర్తి జస్టిస్ జాయ్‌మాల్య బాగ్చి కూడా ఓటరు జాబితాలో పేరు ఉన్న వ్యక్తి మళ్లీ ఫారం-6 సమర్పించాల్సి రావడంపై ఆందోళన వ్యక్తం చేసినట్లు వార్తా కథనంలో పేర్కొన్నారు. ఓటు హక్కు పౌరులకు అత్యంత కీలకమైనదని, దాని విషయంలో అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం



ఉందని ధర్మాసనం స్పష్టం చేసింది.

43 లక్షల పేర్లు తొలగించారా?

పిటిషనర్ తరఫున వాదించిన న్యాయవాది ప్రశాంత్ భూషణ్.. నివాసం మారడం, అందుబాటులో లేకపోవడం, ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించకపోవడం వంటి కారణాలతో దిల్లీ ముసాయిదా ఓటరు జాబితా నుంచి సుమారు 43 లక్షల మంది పేర్లు తొలగించినట్లు వాదించారు. చాలామందికి ఫారం సమర్పించాల్సిన విషయం తెలియలేదని, మరికొందరికి పాత చిరునామాలకు ఫారాలు పంపించారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. గతంలో ఓటర్లుగా నమోదైనవారు తిరిగి జాబితాలో పేరు చేర్చుకోవడానికి ఫారం-6 సమర్పించాల్సి రావడం వల్ల, తాము గతంలో ఓటర్లుగా నమోదు కాలేదన్నట్లుగా ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. గడువులోగా ఎన్యుమరేషన్ ఫారం సమర్పించలేకపోయినవారికి మరోసారి అవకాశం కల్పించాలని కోరారు. నివాసం మారినవారు అవసరమైన వివరాలను ఫారం-8 ద్వారా సవరించుకునే అవకాశం ఇవ్వాలని సూచించారు.

గడువు ముగిసినా ఫారాలు స్వీకరించొచ్చుగా!

ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించిన తర్వాత ఎన్యుమరేషన్ ఫారాలను స్వీకరించడంలో అభ్యంతరం ఏమిటని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నించింది. తుది ఓటరు జాబితా సిద్ధమయ్యే వరకు గతంలో నమోదైన ఓటర్లకు ఆలస్యంగా ఫారాలు సమర్పించే అవకాశం కల్పించవచ్చని సూచించింది. గడువు ముగిసిందన్న కారణంతోనే ఫారాలను స్వీకరించకపోవడం వల్ల ఓటర్లకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశముందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఆలస్యంగా వచ్చిన ఫారాలను స్వీకరించే అంశాన్ని పరిశీలించడం ద్వారా అనేక సమస్యలను పరిష్కరించవచ్చని సూచించింది.

తుది జాబితా తర్వాత కూడా అవకాశం: ఈసీ

ఎన్నికల సంఘం తరఫున సీనియర్ న్యాయవాది దామా శేషాద్రి నాయుడు వాదనలు వినిపిస్తూ.. ఎస్ఐఆర్ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. పిటిషనర్లు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. తుది ఓటరు జాబితా ప్రచురించిన తర్వాత కూడా తమ పేర్లను చేర్చుకోవాలనుకునేవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చని వివరించారు. ఫారం-6 ద్వారా పేరును తిరిగి చేర్చడాన్ని కొత్త ఓటరుగా నమోదు చేయడంగా కాకుండా, సవరించిన జాబితాలో తిరిగి చోటు కల్పించే ప్రక్రియగా చూడాలని ఎన్నికల సంఘం తరఫు న్యాయవాది వాదించినట్లు సమాచారం.

ప్రజలకు అవగాహన కల్పించాలి

ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన నిబంధనలు, ఓటర్లు సమర్పించాల్సిన ఫారాలు, పేర్ల సవరణకు అనుసరించాల్సిన విధానాలపై సాధారణ ప్రజలకు అర్థమయ్యే భాషలో విస్తృత ప్రచారం చేయాలని సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి సూచించింది. ఓటర్లు అవసరమైన చర్యలు తీసుకోకపోతే ఎదురయ్యే పరిణామాలను కూడా స్పష్టంగా వివరించాలని పేర్కొంది. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, ప్రజలకు సరైన సమాచారం అందించడం కీలకమని ఈ విచారణ మరోసారి ప్రాధాన్యాన్ని చాటింది. తదుపరి విచారణను ధర్మాసనం రెండు వారాలకు వాయిదా వేసింది.

స్పెయిన్‌లో ఘోర ప్రమాదం

స్పెయిన్ టోలెడో ప్రావిన్స్‌లో ఘోర రైలు ప్రమాదం జరిగింది. రెండు హైస్పీడ్ రైళ్లు ఢీకొన్న ఘటనలో 64 మంది మృతిచెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. మూడు బోగీలు పట్టాలు తప్పగా, రెండు బోగీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారుఈ ఘటనపై స్పెయిన్ ప్రధానమంత్రి స్పందించారు. స్పెయిన్ రైల్వే నిర్వహణ సంస్థ ఏడీఐఎఫ్ తెలిపిన వివరాల ప్రకారం, దేశంలోని మధ్య ప్రాంతమైన టొలెడో ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. బుధవారం మాడ్రిడ్ నుంచి నైరుతి ప్రాంతంలోని సెవిల్లెకు వెళ్తున్న రెండు హైస్పీడ్ రైళ్లు ఒకే దిశలో ప్రయాణిస్తున్నాయి. వీటిలో ఒక రైలు ఆగి ఉండగా, వెనుక నుంచి వచ్చిన మరో రైలు దాని వెనుక భాగాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో రెండు బోగీలు పట్టాలు తప్పాయి. ఢీకొన్న తీవ్రతకు ఓ బోగీ పూర్తిగా ధ్వంసమై, దాని విడిభాగాలు సమీపంలోని వాలులో చెల్లాచెదురుగా పడిపోయాయి. ప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు. రెండు రైళ్లలో కలిపి 500 మందికిపైగా ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. మూడు బోగీలు చెల్లాచెదురుగా పడి ఉన్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. ప్రమాద తీవ్రత దృష్ట్యా మూడు హెలికాప్టర్లు, రెండు మొబైల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్లను ఘటనా స్థలినికి పంపినట్లు ఓ అధికారి వెల్లడించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు స్పోర్ట్స్ పెవిలియన్‌ను సిద్ధం చేశామని ఉర్డా మేయర్ తెలిపారు.

రైళ్ల రాకపోకలకు అంతరాయం

ఈ ప్రమాదంతో మాడ్రిడ్ –అండలూసియా మధ్య రైళ్ల రాకపోకలను అధికారులు నిలిపివేశారు. ప్రయాణికులకు అవసరమైన సహాయం అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఐఆర్‌వో సంస్థ కూడా తన భద్రతా ప్రోటోకాల్‌లను అమల్లోకి తెచ్చి, అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు వెల్లడించింది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి గురైన రైళ్లలో ఒకటి ప్రభుత్వ రంగ సంస్థ రెన్ఫేకు చెందినది కాగా, మరొకటి ప్రైవేటు సంస్థ ఐఆర్‌వోకు చెందినది. రెన్ఫే రైలులో 397 మంది, ఐఆర్‌వో రైలులో 147 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. స్పెయిన్ ఆరోగ్యశాఖ మంత్రి మోనికా గార్సియా తెలిపిన వివరాల ప్రకారం, అత్యంత తీవ్రంగా దెబ్బతిన్న రెండు బోగీల్లో చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడంపై సహాయక బృందాలు దృష్టి సారించాయి. క్షతగాత్రులను సమీపంలోని వివిధ ఆసుపత్రులకు తరలిస్తున్నారు. ఢీకొన్న వేగం, తీవ్రతను బట్టి చూస్తే ఇది పెను విషాదంగా మారే అవకాశముందని ఆందోళన వ్యక్తం చేశారు. అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, అత్యవసర సేవల బృందాలతో పాటు సైనిక అత్యవసర విభాగాన్ని కూడా ప్రమాద స్థలానికి పంపించారు. క్షతగాత్రులకు చికిత్స అందించేందుకు ఉర్డా పట్టణంలోని క్రీడా ప్రాంగణాన్ని సిద్ధం చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు.

ప్రధాని దిగ్భ్రాంతి

ఈ ఘటనపై స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై దృష్టి సారించేందుకు తన అధికారిక కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు. బాధితులకు సహాయం అందించేందుకు అత్యవసర సిబ్బంది సంఘటనా స్థలంలో పనిచేస్తున్నారని తెలిపారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. కాస్టిల్లా-లా మాంచా ప్రాంత అధ్యక్షుడు ఎమిలియానో గార్సియా-పేజ్ కూడా ప్రమాద స్థలానికి బయలుదేరినట్లు వెల్లడించారు.

ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్

ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు గుడ్ న్యూస్. 1.17 కోట్లకుపైగా ఉన్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూర్చేలా కరవు భత్యం (డీఏ), కరవు సహాయం (డీఆర్?)ను 3 శాతం మేర పెంచడానికి కేంద్ర కేబినెట్ బుధవారం ఆమోదం తెలిపింది. అంతేకాదు కేంద్ర కేబినెట్ బుధవారం జరిగిన సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.10 వేల కోట్లతో కంటైనర్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రమోషన్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. అలాగే రూ.7,395 కోట్లతో పీఎం వికసిత్ గ్రామ్ స్వరాజ్ యోజనకు, రూ.1,856 కోట్లతో ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ స్కీమ్‌కు ఆమోదం తెలిపింది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, దీపావళికి ముందు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేబినెట్ డీఏ, డీఆర్‌లను పెంచాలని నిర్ణయం తీసుకుందని తెలిపారు. అంతేకాదు ఈ డీఏ, డీఆర్‌ల పెంపు 2026 జులై 1 నుంచే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయం వల్ల 48.54 లక్షల మంది ఉద్యోగులు, 68.71 లక్షల మంది పెన్షనర్లు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.

దేశీయ తయారీకి ప్రోత్సాహం!

కార్గో కంటైనర్ల దేశీయ తయారీని ప్రోత్సహించేందుకు కేంద్ర కేబినెట్ బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.10వేల కోట్లతో 'కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకం'ను ఆమోదించింది. భారతదేశాన్ని కంటైనర్ల తయారీలో స్వయంసమృద్ధిగా మార్చడం, అంతర్జాతీయ రవాణా రంగంలో మన దేశ వాటాను పెంచడమే లక్ష్యంగా ఈ పథకాన్ని తీసుకువచ్చింది. ఇందులో భాగంగా, కంటైనర్ల తయారీ సంస్థలకు- వడ్డీ రాయితీలు, నిర్వహణ ఖర్చులు, టెస్టింగ్ సర్టిఫికేషన్, భూమి లీజింగ్ విషయంలో సాయం అందిస్తారు.

ఈ అర్హతలు ఉండాల్సిందే!

ఈ పథకం కింద ప్రయోజనాలు పొందాలంటే, కంపెనీలు కొన్ని నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అవి ఏమిటంటే, కొత్తగా ఏర్పాటు చేసే ఫ్యాక్టరీలకు గ్రీన్?ఫీల్డ్? సౌకర్యం ఉండాలి. ఏడాదికి కనీసం లక్ష కంటైనర్లు తయారు చేసే సామర్థ్యం ఉండాలి. ఆ ప్రామాణిక కంటైనర్ల సైజు ఇరవై అడుగుల పొడవు ఉండాలి. ఇప్పటికే ఉన్న ఫ్యాక్టరీలు తమ ప్లాంట్?ను విస్తరించుకోవాలంటే, ఏడాదికి అదనంగా 25వేలు కంటైనర్లను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలి. అంతేకాదు ప్రభుత్వ ప్రాథమిక ఆమోదం లభించిన మూడేళ్లలోపు ఈ ప్లాంట్ల నిర్మాణాన్ని పూర్తి చేసి, కంటైనర్ల ఉత్పత్తిని ప్రారంభించాల్సి ఉంటుంది. అంతేకాదు ఈ ఫ్యాక్టరీల్లో తయారయ్యే కంటైనర్లు తప్పనిసరిగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి.

గ్రామాల కోసం నిధులు!

ప్రధానమంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ యోజనకు రూ.7,395 కోట్లను కేటాయింపునకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ, గ్రామీణ పరిపాలనలో ఇది ఒక సంచలనాత్మకమైన మార్పు, ఇది ఒక నూతన ఒరవడి అని అన్నారు. "ఇకపై గ్రామ పంచాయితీలే తమ గ్రామాల్లో ఉన్న వనరులను, అక్కడి సమస్యలను, లోపాలను స్వయంగా గుర్తించి, అక్కడి అవసరాలకు అనుగుణంగా సొంతంగా అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసుకునేలా ఈ పథకం వీలు కల్పిస్తుంది. అలాగే పంచాయితీల్లో గెలిచిన ప్రజాప్రతినిధులకు గ్రామాన్ని ఎలా ప్రగతి పథంలో నడపాలి. నిధులను ఎలా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశాలపై సాధారణ, ప్రత్యేక శిక్షణ ఇస్తారు. దీనివల్ల వారిలో పరిపాలనా సామర్థ్యాలు పెరుగుతాయి. అంతేకాదు గ్రామాలు కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చే గ్రాంట్లను సరైన పద్ధతిలో ఎలా వాడుకోవాలో నేర్పిస్తారు. వీటితోపాటు గ్రామ పంచాయితీలు తమ సొంత వనరుల ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలో మార్గనిర్దేశం చేస్తారు. దీని వల్ల గ్రామపంచాయితీలు స్వయంసమృద్ధిని సాధించడానికి వీలవుతుంది" అని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

వెయ్యి కి.మీ. రేంజ్ మిస్సైళ్లు...

భారత్, జపాన్ మధ్య రక్షణ సంబంధాలు మరింత బలపడుతున్నాయి. తమ సైన్యానికి అత్యాధునిక క్షిపణుల వినియోగంపై శిక్షణ ఇచ్చేందుకు భారత్‌లోని శిక్షణా కేంద్రాలను వినియోగించుకోవాలని జపాన్ భావిస్తోంది. ఈ మేరకు తమ సిబ్బందిని చర్చల కోసం భారత్‌కు పంపినట్లు జపాన్ గ్రౌండ్ సెల్ఫ్ డిఫెన్స్ ఫోర్స్ (జీఎస్‌డీఎఫ్) చీఫ్ ఆఫ్ స్టాఫ్ జనరల్ మసయోషి అరాయ్ స్వయంగా వెల్లడించారు. సుమారు 1,000 కిలోమీటర్ల పరిధి కలిగిన ఉపరితలం నుంచి నౌకలను ఛేదించే క్షిపణులపై సమర్థవంతమైన శిక్షణ ఇవ్వడం తమకు పెద్ద సవాలుగా మారిందని జనరల్ అరాయ్ తెలిపారు. ఈ నేపథ్యంలో దేశీయంగా, విదేశాల్లో శిక్షణా అవకాశాలను పరిశీలిస్తున్నామని, ఇందులో భాగంగానే భారత్‌తో సంప్రదింపులు జరుపుతున్నామని వివరించారు. కేవలం క్షిపణులే కాకుండా, చిన్న తరహా అటాక్ డ్రోన్ల ప్రయోగానికి గల అవకాశాలపై కూడా చర్చిస్తున్నట్లు ఆయన ధ్రువీకరించారు. సంక్లిష్టంగా మారిన భద్రతా వాతావరణంలో ఇండో-పసిఫిక్‌లో భారత్‌ను జపాన్ ఒక ముఖ్యమైన భాగస్వామిగా చూస్తోందని, రక్షణ సహకారాన్ని మరింత పటిష్ఠం చేసుకోవాలని కోరుకుంటోందని విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే, భారత్‌తో ఉన్న సంబంధాల సున్నితత్వం దృష్ట్యా పూర్తి వివరాలను వెల్లడించలేనని జనరల్ అరాయ్ పేర్కొన్నారు.

నీటి నాణ్యతపై రాజీ వద్దు!

-మొదటిపేజీ తరువాయి

చేసిన నీటినే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. హైదరాబాద్ కోర్ అర్బన్?లో ఎట్టి పరిస్థితుల్లోనూ తాగు నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు. క్యూర్ ఏరియాలో మంచినీటి సరఫరా, ఎస్టీపీల నిర్మాణం, ట్రీటెడ్ వాటర్ వినియోగంపై ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఎల్‌నినో నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని, క్యూర్ ఏరియాలోని మురుగునీటి శుద్ధి కేంద్రాలు, ఎస్టీపీలు వంద శాతం సామర్థ్యంతో పనిచేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. సెక్రటేరియట్‌తోపాటు సీఎంవో, అవుటర్ రింగ్, మైట్రో రైల్, ఇతర శాఖల కార్యాలయాల్లో పచ్చదనం నిర్వహణ, ఇతర అవసరాలకు శుద్ది చేసిన నీటిని వినియోగించేలా చూడాలని సీఎం సూచించారు. పబ్లిక్ పార్క్‌లు, రోడ్ల శుభ్రతకు కూడా ట్రీటెడ్ వాటర్‌నే వాడాలన్నారు. భవన నిర్మాణంలో శుద్ది చేసిన నీటినే వాడాలనే నిబంధనను కచ్చితంగా అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రైవేట్ ఎస్టీపీల ఏర్పాటును ప్రోత్సహించాలని, డేటా సెంటర్లకూ శుద్ధి చేసిన నీటినే సరఫరా చేయాలని సీఎం ఆదేశించారు. ఎస్టీపీల నిర్వహణకు సోలార్ విద్యుత్‌ను వినియోగించే అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి రెడ్కో ఉన్నతాధికారులను ఆదేశించారు.

ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి

ఎస్టీపీల్లో నీటి శుద్ధికి అత్యాధునిక సాంకేతిక ప్రమాణాలు పాటించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నీటి నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీ పడొద్దన్నారు. ప్రతి శుద్ధి కేంద్రం వద్ద ప్రత్యేక అధికారిని నియమించాలని, అన్ని ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానించి, నిరంతరం పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. ఈ కేంద్రాల పనితీరును హైడ్రా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. శుద్ధి చేసిన నీటిని సరఫరా చేసే ట్యాంకర్లను ట్రాక్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేయాలని, ఈ నీటి వినియోగంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సీఎం సూచించారు. ట్రీటెడ్ వాటర్ కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలన్నారు. ఎస్టీపీల నిర్వహణ, ట్రీటెడ్ వాటర్ వినియోగానికి సంబంధించి నవంబర్ 1 నుంచి ఆదేశాలు అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రస్తుతం 26 ఎస్టీపీల్లో ట్రీటెడ్ వాటర్?ను గ్రీన్ ట్యాంకర్స్ ద్వారా పంపిణీ చేస్తున్నట్లు జలమండలి అధికారులు రేవంత్ రెడ్డికి తెలిపారు. వినియోగదారుల నుంచి కేవలం రవాణా రుసుం మాత్రమే వసూలు చేస్తున్నామని, నీళ్లను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. సమీక్షలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఉన్నతాధికారులు మాణిక్ రాజ్, నవీన్ నికోలస్, సృజన, వినయ్ కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, జితేష్ వి.పాటిల్, రవి, ముకుందరెడ్డి సహా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోన్న అర్నబ్ తుపాన్
ఉత్తర తెలంగాణకు భారీ వర్ష సూచన

అర్నబ్ తుపాను ప్రభావం తెలంగాణపై ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. తుపాను ప్రభావంతో ఉమ్మడి ఖమ్మంతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు భారీ వర్ష సూచన ఉన్నట్లు తెలిపింది. ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. ఉమ్మడి వరంగల్ జిల్లాకు ఎల్లో హెచ్చరికలు చేసింది. మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు పేర్కొంది.

33 విమానాలు రద్దు

ప్రతికూల వాతావరణం నేపథ్యంలో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లాల్సిన, రావాల్సిన 33 విమానాలను అధికారులు రద్దు చేశారు. శంషాబాద్ నుంచి విజయవాడ, రాజమండ్రి, విశాఖకు వెళ్లాల్సిన విమానాలు రద్దు చేసినట్లు తెలిపారు. వాతావరణ పరిస్థితుల మేరకు తదుపరి సర్వీసులు నడుపుతామని అధికారులు వెల్లడించారు.

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

ఖమ్మం పట్టణంలో ఉదయం నుంచి తేలికపాటి నుంచి ఓ మోస్తరు వాన కురుస్తోంది. మధిర, సత్తుపల్లి, వైరా, పాలేరు, ఏన్కూరు, తిరుమలాయపాలెం మండలాల్లోనూ ముసురు పట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, ఇల్లందు, అశ్వరావుపేట, మణుగూరు మండలాల్లోనూ ఉదయం నుంచి వర్షం కురుస్తోంది. తుపాను కారణంగా జిల్లాలో ఇవాళ విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. కొత్తగూడెం జిల్లాలో మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు చలిగాలులతో మేఘావృతమై ఉన్న వాతావరణం సాయంత్రానికి వర్షంగా మారింది. ఏకధాటిగా సాధారణ



వర్షం కురుస్తూనే ఉంది. ఒకవైపు వర్షం మరోవైపు గాలులు వీస్తుండటంతో జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. మరోవైపు ప్రజలంతా తుపాను కారణంగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజు వర్షపాతం ఇంకా పెరిగే అవకాశం ఉందని తెలిపారు.

సిబ్బందికి సెలవులు రద్దు

తుఫాను నేపథ్యంలో జిల్లా అధికారులు, ఇతర సిబ్బందికి మంజూరు చేసిన సెలవులను ఉన్నతాధికారులు రద్దు చేశారు. ప్రతి ఒక్కరూ విధులకు హాజరై, తమ హెడ్‌క్వార్టర్లలోనే అందుబాటులో ఉండాలని, అనుమతి లేకుండా హెడ్‌క్వార్టర్‌ను విడిచి వెళ్లరాదని ఆదేశాలు జారీ చేశారు. తుఫాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణ చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు సూచించారు. ప్రజలు విద్యుత్ స్తంభాలు, తెగిపడిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని సూచించారు. పాత గోడలు, శిథిలావస్థలో ఉన్న భవనాల సమీపంలో ఉండకూడదని, అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సూచించిన జాగ్రత్తలను పాటించాలని తెలిపారు.

లోక్‌తంత్ర బచావో అరాచకత హటావో
నవంబర్ 2న షా మహాపాదయాత్ర

హైదరాబాద్ : దేశంలో ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతపై రాజకీయ రగడ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఎన్నికల సంఘం పనితీరును తప్పుపడుతూ కాంగ్రెస్ సారథ్యంలోని 'ఇండీ' కూటమి దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో, అధికార బీజేపీ దూకుడు పెంచింది. విపక్షాలు లేవనెత్తుతున్న ఆరోపణలను ప్రజల్లో ఎండగట్టడమే కాకుండా, వాటి వెనుక ఉన్న రాజకీయ ప్రయోజనాలను తిప్పికొట్టేందుకు బీజేపీ అధిష్ఠానం కార్యాచరణ ప్రకటించింది. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రతిఘటన ర్యాలీలు, సభలు నిర్వహించాలని నిర్ణయించింది.బీజేపీ రూపొందించిన దేశవ్యాప్త ఆందోళనల్లో హైదరాబాద్ కూడా భాగం కానుంది. నవంబర్ 2న నగరంలోని చారిత్రక ట్యాంక్ బండ్ పరిసరాల్లో భారీ 'మహా పాదయాత్ర' చేపట్టేందుకు రాష్ట్ర బీజేపీ సన్నాహాలు చేస్తోంది. "లోక్‌తంత్ర బచావో ? అరాచకత హటావో" అనే నినాదంతో సాగే ఈ పాదయాత్రకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా హాజరుకానున్నారు. కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఈ కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.కేంద్రంలో అధికారం, సంస్థాగత బలం ఉన్న బీజేపీ.. విపక్షాలు లేవనెత్తే అంశాలను తిప్పికొట్టడంలో అమిత్ షా శైలి భిన్నంగా ఉంటుంది. ప్రత్యర్థులు రాజ్యాంగ సంస్థలపై దాడి చేస్తున్నారని ఆరోపించడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థల

రక్షణ పేరిట ప్రజల్లో సానుభూతిని కూడగట్టడం బీజేపీ ప్రధాన వ్యూహం. ఈ పాదయాత్ర ద్వారా కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాల ఆరోపణలు ఎన్నికల్లో ఓటమి భయంతో చేస్తున్నవేనని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని బీజేపీ భావిస్తోంది.ట్యాంక్ బండ్ పరిసరాల్లో జరిగే ఈ మహా పాదయాత్రకు కనీసం లక్ష మంది కార్యకర్తలు, మద్దతుదారులను సమీకరించాలని హైకమాండ్ రాష్ట్ర శాఖకు స్పష్టమైన టార్గెట్ విధించింది. తెలంగాణ రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఈ జన సమీకరణ బీజేపీకి ఒక లిట్మస్ టెస్ట్ లాంటిది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండగా, ప్రాంతీయంగా తన ఉనికిని బలోపేతం చేసుకోవడానికి బీజేపీకి ఇదొక శక్తివంతమైన వేదిక కానుంది.ఈ భారీ సమీకరణ ద్వారా అటు జాతీయ స్థాయిలో విపక్షాల కూటమికి గట్టి సందేశం పంపడంతో పాటు, ఇటు రాష్ట్ర స్థాయిలో అధికార కాంగ్రెస్‌పై ఒత్తిడి పెంచవచ్చని బీజేపీ వ్యూహకర్తలు అంచనా వేస్తున్నారు. హైదరాబాద్‌లోని ట్యాంక్ బండ్ వంటి కీలక ప్రాంతంలో లక్ష మందితో ప్రదర్శన నిర్వహించడం ద్వారా రాజకీయ మైలేజ్ సాధించవచ్చని పార్టీ భావిస్తోంది. ఇందుకోసం గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల జిల్లాల శ్రేణులను సమాయత్తం చేసేందుకు కార్యాచరణ మొదలైంది.ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తిపై విపక్షాలు చేస్తున్న ఆందోళనలు కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయి నిరసనలుగా మారుతుండటంతో, బీజేపీ కూడా ధీటుగా బదులిచ్చేందుకే సిద్ధమైంది. విపక్షాల విమర్శలను రక్షణాత్మక ధోరణిలో కాకుండా, దూకుడైన ఎదురుదాడితో ఎదుర్కోవాలన్నదే అమిత్ షా రాక వెనుక ఉన్న అసలు ఉద్దేశం. మొత్తంగా, ఎన్నికల కమిషన్ అంశం చుట్టూ దేశవ్యాప్తంగా మొదలైన ఈ రాజకీయ ఘర్షణ కేవలం ఢిల్లీకే పరిమితం కాకుండా రాష్ట్రాల రాజధానులకు పాకింది

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

హైదరాబాద్: పలువురు సీనియర్ ఐఏఎస్ అధికారులపై వేటు వేసిన ప్రభుత్వం.. తాజాగా కాంట్రవర్సీలు జరిగిన శాఖల నుంచి సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. విద్యుత్ శాఖ నుంచి సీనియర్ ఐఏఎస్ అధికారి నవీన్ మిట్టల్ తప్పించిన సర్కార్.. సీనియర్ ఐఏఎస్ అధికారి సభ్యసాచి ఘోష్ నుంచి ట్రైబల్ వెల్ఫేర్ శాఖ తొలగించింది. స్పెషల్ సీఎస్ జయష్ రంజన్ నుంచి మున్సిపల్ శాఖలను సర్కార్ తప్పించింది. ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం.. జయేష్ రంజన్‌కు ఈఎఫ్ఎస్ అండ్ టీ శాఖ బాధ్యతలు అప్పగించింది. వికాస్ రాజ్‌కు ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. నవీన్ మిట్టల్‌కు రెవెన్యూ, ఆర్‌అండ్‌ఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ఎస్ఏడీ శాఖల బాధ్యతలు అప్పగించింది. శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ (ఎండోమెంట్స్) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా పోస్టింగ్ ఇవ్వగా.. ఎ.వాణీ ప్రసాద్‌కు స్పోర్ట్స్, హెరిటేజ్ తెలంగాణ డైరెక్టర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించింది. రాహుల్ బొజ్జాకు ట్రైబల్ వెల్ఫేర్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాధ్యతలు ఇవ్వగా.. ఐలంబార్తి కేకు రవాణా శాఖ కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. సర్ఫరాజ్ అహ్మద్‌కు హెచ్ఎండీఏ, మెట్రోపాలిటన్ ఏరియా అభివృద్ధి సంస్థల బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. శృతి ఓజాకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా పోస్టింగ్ ఇచ్చింది. హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ డైరెక్టర్‌గా ముషారఫ్ అలీ ఫారూఖీ, డబ్ల్యూసీడీ అండ్ ఎస్సీ శాఖ డైరెక్టర్‌గా డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణలకు పోస్టింగ్ ఇచ్చిన ప్రభుత్వం.. జితేష్ వి. పాటిల్‌కు టీజీఎస్పీడీసీఎల్ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ బాధ్యతలను అప్పగించింది.

ఎల్‌నినో కరువుపై అఖిలపక్ష కసరత్తు



-మొదటిపేజీ తరువాయి

కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించడం, అవసరమైన ప్రాంతాలకు నీటిని అందించే ఏర్పాట్లపై చర్చించారు. కరువు పరిస్థితుల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాల్సిన అవసరాన్ని గుర్తించారు.

రైతులకు ప్రత్యామ్నాయ పంటల ప్రణాళిక

వర్షాభావ ప్రభావం వ్యవసాయ రంగంపై పడకుండా రైతులకు తగిన సూచనలు ఇవ్వడం, రబీ సీజన్‌లో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహించడం వంటి అంశాలపై చర్చ జరిగింది. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల ఎంపిక చేసుకునేలా రైతులకు అవగాహన కల్పించడం, సాగునీటి అవసరాలకు విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడటం వంటి అంశాలను పరిశీలించారు. కరువు ప్రభావాన్ని తగ్గించేందుకు వ్యవసాయ శాఖతో పాటు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరాన్ని చర్చించారు.

అన్ని పార్టీల సహకారంతో కార్యాచరణ

సమావేశానికి ప్రభుత్వ తరఫున మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ధనసరి సీతక్క, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి బోయినపల్లి వినోద్‌కుమార్, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎల్.రమణ పాల్గొన్నారు. బీజేపీ, ఎంఐఎం, సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి తదితర పార్టీల ప్రతినిధులు కూడా సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు.

కేంద్ర సాయం కోరేందుకు ప్రభుత్వం యోచన

ఎల్‌నినో ప్రభావాన్ని తీవ్ర సవాలుగా పరిగణించిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులను అప్రమత్తం చేశారు. వర్షపాతం లోటు, జలాశయాల్లో నీటి లభ్యత తగ్గడం వంటి పరిస్థితుల నేపథ్యంలో రైతులు పంటల సాగుపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కరువు ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి సహకారం కోరే అంశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోంది. గతంలో రాష్ట్ర శాసనసభ కేంద్రాన్ని రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీ కోరుతూ తీర్మానం చేసింది.

ముందస్తు చర్యలపై ప్రభుత్వ దృష్టి

ఎల్‌నినో ప్రభావం ఎంతకాలం కొనసాగుతుందనే అంచనాలతోపాటు అందుబాటులో ఉన్న నీటి వనరులు, వ్యవసాయ అవసరాలు, ప్రజల తాగునీటి అవసరాలను సమన్వయం చేసుకోవడం ప్రభుత్వానికి కీలకంగా మారింది. అఖిలపక్ష నేతల నుంచి అందిన సూచనలను పరిగణనలోకి తీసుకుని కరువు నివారణకు అవసరమైన చర్యలను రూపొందించడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలకు, రైతులకు ఇబ్బందులు తగ్గించేలా వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని సమావేశం స్పష్టం చేసింది.

ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కమిటీలు



హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మండల స్థాయి సమన్వయ కమిటీలను నియమించింది. రాష్ట్రంలో ఈ ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు మండల సమన్వయ కమిటీల ఏర్పాటుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు జీవో ఆర్టీ నంబర్ -579ను పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో కమిటీలను ఏర్పాటు చేసింది. గ్రామీణ కుటుంబాలకు ఉపాధి కల్పన, తాగునీటి భద్రత, పశుగ్రాసం అందుబాటుపై కమిటీలు ప్రత్యేక దృష్టిసారించనున్నాయి. 35,959 చిన్న నీటిపారుదల చెరువుల పరిధిలో పశుగ్రాసం సాగుకు అనువైన ప్రాంతాలను ఈ కమిటీలు గుర్తించనుంది. మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో పశుగ్రాసం సాగును ప్రోత్సహించేందుకు చర్యలు చేపట్టనుంది. పశువులకు తాగునీటి కోసం కొత్త నీటి తొట్టెల నిర్మాణం, ఇప్పటికే ఉన్న తొట్టెల మరమ్మతులను చేయనుంది. వ్యవసాయ కుంటలు, చెక్‌డ్యామ్‌లు, బోర్‌వెల్ రీచార్జ్ నిర్మాణాల ద్వారా నీటి సంరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వనుంది. గ్రామీణ రహదారులు, కల్వర్టులు, అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవనాలు, పశువుల షెడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టనుంది. ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికలను రూపకల్పన చేయనుంది. మండల సమన్వయ కమిటీలు వారానికి కనీసం ఒకసారి సమావేశమై పనుల పురోగతిపై సమీక్షించనుంది. వారంతపు నివేదికలను జిల్లా కలెక్టర్లకు సమర్పించాలని ఆదేశించనుంది. ఆయా కమిటీల ఏర్పాటు, పనుల అమలుపై పర్యవేక్షణ బాధ్యత జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ప్రభుత్వం అప్పగించనుంది.

బిజినెస్

ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం దీపావళి గిఫ్ట్.. డీఏ పెంపు



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం గుడ్‌న్యూస్ చెప్పింది. కరవు భత్యాన్ని (డీఏ) మరో 3 శాతం పెంచాలని నిర్ణయించింది. దీంతో ఆ ఉద్యోగుల డీఏ 60 నుంచి 63 శాతానికి డీఏ పెరిగింది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఉద్యోగ విరమణ చేసి పింఛన్ పొందుతున్నవారికి ఇస్తున్న కరవు భృతి (డీఆర్) కూడా 3శాతం పెంచాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో డీఏ పెంపునకు ఆమోదం లభించింది. ఈ ఏడాది జులై నుంచే వర్తిస్తుందని కేంద్రం తెలిపింది. దీంతో కేంద్రంపై రూ.10,016కోట్ల మేర అదనపు భారం పడనుంది. ఈ నిర్ణయంతో 48.54లక్షల ప్రభుత్వ ఉద్యోగులు, 68.71లక్షల పింఛనుదారులకు ప్రయోజనం చేకూరనుంది.

మరిన్ని నిర్ణయాలు

ఇక, నేడు జరిగిన క్యాబినెట్ సమావేశంలో కేంద్రం మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. రూ.10వేల కోట్లతో దేశీయంగా కంటైనర్ తయారీ ప్రోత్సాహక పథకానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.1856 కోట్లతో ఖేలో ఇండియా స్పోర్ట్స్ గూడ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ పథకం, రూ. 7395 కోట్లతో ప్రధాన మంత్రి వికసిత్ గ్రామ స్వరాజ్ పథకానికి కూడా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

స్టాక్ మార్కెట్లలోకి ఘనంగా జియో ప్లాట్‌ఫామ్స్ ఎంట్రీ..

21.36 శాతం ప్రీమియంతో లిస్టింగ్..!



బిలియనీర్ ముకేశ్ అంబానీకి చెందిన టెలికాం, డిజిటల్ విభాగమైన 'జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ స్టాక్ మార్కెట్లలోకి ఘనంగా ఎంట్రీ ఇచ్చింది. జియో ప్లాట్‌ఫామ్స్ షేర్లు బుధవారం ఉదయం ఏకంగా 21.36 శాతం ప్రీమియంతో లిస్టయ్యాయి. ఈ షేర్ ఇష్యూ ధర రూ.1,119 కాగా.. బీఎస్ఈ ఎన్ఎస్ఈలో రూ.1,358 వద్ద ట్రేడింగ్ ప్రారంభమైంది. అంటే ఇన్వెస్టర్లకు ఒక్కో షేర్‌పై రూ.239 మేర లాభం దక్కింది. ఈ లిస్టింగ్‌తో జియో మార్కెట్ విలువ దాదాపు రూ.12.50 లక్షల కోట్లకు చేరింది. దాంతో దేశంలోనే అత్యధిక మార్కెట్ విలువ కలిగిన రెండో సంస్థగా జియో ప్లాట్‌ఫామ్స్ నిలిచింది. ఇప్పటికే రూ.16.24 లక్షల కోట్లతో రిలయన్స్ ఇండస్ట్రీస్ మొదటి స్థానంలో ఉన్నది. తొలి రెండు స్థానాల్లో ముకేశ్ అంబానీకి చెందిన సంస్థలే ఉండటం ఇక్కడ గమనించవల్సిన విషయం.

ఇంత హాయి ఉద్యోగం వదులుకోవాలంటే కష్టమే మరి!!



సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న మైక్రోసాఫ్ట్ ఉద్యోగుల కార్యాలయ వీడియోలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ఆఫీస్‌లో ఉచిత భోజనం, రకరకాల స్నాక్స్, జిమ్, ఇతర సౌకర్యాలను ఆస్వాదిస్తున్న ఉద్యోగుల వీడియోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అయితే, తాజాగా మైక్రోసాఫ్ట్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పథకం వెలువడటంతో ఈ పాత వీడియోలు మళ్లీ తెరపైకి వచ్చాయి. ఇన్ని సౌకర్యాలున్న ఉద్యోగాన్ని వదులుకోవాల్సి వస్తే ఎలా ఉంటుందంటూ కొందరు నెటిజన్లు సటైర్లు వేస్తున్నారు. కొన్నేళ్లుగా మైక్రోసాఫ్ట్, గూగుల్, యాపిల్ వంటి టెక్నాలజీ దిగ్గజాల ఉద్యోగులు తమ రోజువారీ ఆఫీస్ జీవితాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటున్నారు. 'మైక్రోసాఫ్ట్ ఇంజినీర్ జీవితంలో ఒక రోజు'.. 'మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌లో నేను ఏం తింటానంటే..' ఇలా రకరకాల క్యాప్షన్లతో పోస్ట్ చేసిన వీడియోల్లో ఉద్యోగులు వివిధ రకాల భోజనాలు, స్నాక్స్‌తో పాటు ఆఫీస్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను చూపిస్తున్నారు. ఈ వీడియోలు కార్పొరేట్ ఉద్యోగుల జీవనశైలిపై ఆసక్తిని పెంచుతున్నాయి. ఇటీవల మైక్రోసాఫ్ట్ స్వచ్ఛంద ఉద్యోగ విరమణ ఆఫర్ (ఎజూ) గురించి వార్తలు రావడంతో ఈ వీడియోలు మరోసారి వైరల్ అవుతున్నాయి. భారత్‌తో పాటు మరో మూడు దేశాల్లో సుమారు 60 వేల మంది ఉద్యోగులకు వాలంటీరీ ఎగ్జిట్ వర్తించవచ్చన్న నివేదికలు చర్చకు దారితీశాయి. దీంతో గతంలో మైక్రోసాఫ్ట్ ఉద్యోగులుగా తమను పరిచయం చేసుకున్న వ్యక్తులు ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన రీల్స్‌ను పలువురు నెటిజన్లు మళ్లీ షేర్ చేస్తున్నారు. ముఖ్యంగా ఫ్రీ ఫుడ్, ఇతర కార్యాలయ ప్రోత్సాహకాలను చూపించే వీడియోలపై ఎక్స్ (ట్విటర్) వేదికగా జోరుగా చర్చ జరుగుతోంది.

భారీ నష్టాలతో ప్రారంభమైన స్టాక్ మార్కెట్లు..

చమురు ధరల మంటలే కారణమా..?



దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం భారీ నష్టాలతో ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు నష్టపోతున్నాయి. ట్రేడింగ్ ప్రారంభంలో సెన్సెక్స్ 700 పాయింట్లకుపైగా క్షీణించింది. ఉదయం 10.20 గంటల సమయానికి సెన్సెక్స్ 933 పాయింట్ల నష్టంతో 72,665 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 236 పాయింట్లు క్షీణించి 22,512 వద్ద కొనసాగుతోంది. నిఫ్టీ సూచీలో లార్సెన్, బజాజ్ ఆటో, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్, ఎస్‌బీఐ, హిందాల్కో షేర్లు రాణిస్తున్నాయి. ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్, టెక్ మహీంద్రా, టీసీఎస్ స్టాక్స్ నష్టపోతున్నాయి. పశ్చిమాసియా ఉద్రిక్తతలతో బ్రెంట్ క్రూడ్ ఒక బ్యారెల్‌కు 115 డాలర్లపైకి చేరింది. ఈ ధరల పెరుగుదలే భారత మార్కెట్లకు ప్రతికూలంగా మారిందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు అగ్రరాజ్యం అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యాంక్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతుందని అంచనాలు ఉన్నాయి. అయితే ముడి చమురు ధరలు పెరుగుతుండటంతో ద్రవ్యోల్బణం పెరుగుతోంది. దాంతో ఇన్వెస్టర్‌లు అమ్మకాలకు మొగ్గుచూపుతున్నారు. ఫలితంగా దేశీయ మార్కెట్‌లు నష్టాలు మూటగట్టుకుంటున్నాయి.

ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ నం.1గా అభిషేక్.. నాలుగేళ్ల జడేజా ఆధిపత్యానికి బ్రేక్ వేసిన యాన్సెన్



ఐసీసీ తాజాగా విడుదల చేసిన తాజా ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. భారత యువ సంచలనం అభిషేక్ శర్మ టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో తిరిగి అగ్రస్థానాన్ని కైవసం చేసుకోగా, దక్షిణాఫ్రికా స్టార్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్ టెస్టుల్లో ఏకకాలంలో నంబర్ 1 బౌలర్‌గా, నంబర్ 1 ఆల్‌రౌండర్‌గా నిలిచి చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లో ఈ రెండు కేటగిరీల్లోనూ యాన్సెన్ అగ్రస్థానానికి చేరడం ఇదే తొలిసారి. ఆస్ట్రేలియాతో గెబెర్హాలో జరిగిన రెండో టెస్టులో దక్షిణాఫ్రికా విజయంలో యాన్సెన్ కీలక పాత్ర పోషించాడు. బ్యాటింగ్‌లో 85 పరుగులు చేయడమే కాకుండా, ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 5 వికెట్లు పడగొట్టి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. ఈ అద్భుత ప్రదర్శనతో టెస్ట్ బౌలింగ్ చార్టులో ఐదు స్థానాలు ఎగబాకి ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్‌ను అధిగమించాడు. ఇక, ఆల్‌రౌండర్ల విభాగంలో యాన్సెన్ భారత స్టార్ రవీంద్ర జడేజాను వెనక్కి నెట్టి అగ్రపీఠాన్ని అధిరోహించాడు. గత నాలుగేళ్లకు పైగా జడేజానే టెస్ట్ ఆల్‌రౌండర్ల జాబితాలో నంబర్ 1గా కొనసాగుతుండటం గమనార్హం. మరోవైపు, టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ తన విధ్వంసకర బ్యాటింగ్‌తో టీ20ల్లో మళ్లీ సింహాసనాన్ని దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్‌టన్‌లో జరిగిన మూడో టీ20లో కేవలం 35 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి, మొత్తం 38 బంతుల్లో 113 పరుగులు సాధించాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్ ఫలితంగా సహచర ఆటగాడు ఇషాన్ కిషన్‌ను అధిగమించి తిరిగి నంబర్ 1 ర్యాంకును అందుకున్నాడు. అభిషేక్ తొలిసారిగా 2025 జులైలో ఈ ఘనత సాధించాడు. అలాగే సంజూ శాంసన్ ఆరు స్థానాలు ఎగబాకి 20వ ర్యాంకుకు చేరుకోగా, బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్ 15వ స్థానానికి చేరాడు. ఇక, టెస్ట్ బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా నాలుగు స్థానాలు మెరుగుపరుచుకుని రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 179 పరుగులతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలవడం అతనికి కలిసొచ్చింది. ఈ జాబితాలో ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ మాత్రమే అతని కంటే ముందున్నాడు.

భారత్, యాషెస్ సిరీస్‌లతో క్రికెట్ ఆస్ట్రేలియాకు రికార్డు స్థాయి ఆదాయం!



క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ఆర్థికంగా భారీ విజయాన్ని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో 601.1 మిలియన్ల ఆస్ట్రేలియా డాలర్ల (సుమారు 423 మిలియన్ డాలర్లు) ఆదాయాన్ని, 81.8 మిలియన్ల ఆస్ట్రేలియన్ డాలర్ల(57 మిలియన్ డాలర్లు) నికర మిగులును సాధించింది. భారత్‌తో జరిగిన పరిమిత ఓవర్ల సిరీస్, ఇంగ్లండ్‌తో జరిగిన ప్రతిష్ఠాత్మక యాషెస్ సిరీస్‌ల మీడియా హక్కుల ద్వారా ఈ భారీ ఆదాయం సమకూరినట్లు సీఏ వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరంలో 11.3 మిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్ల నష్టాన్ని నమోదు చేసిన సీఏ, ఈసారి రికార్డు లాభాలను ప్రకటించడం విశేషం. ఈ ఏడాది అంతర్జాతీయ సీజన్‌లో వాణిజ్యపరంగా బలమైన ప్రదర్శన, రికార్డు స్థాయి ప్రేక్షకాదరణ లభించిందని క్రికెట్ ఆస్ట్రేలియా తెలిపింది. ముఖ్యంగా, ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగిన యాషెస్ టెస్టు సిరీస్‌కు ప్రేక్షకులు పోటెత్తారు. 18 రోజుల పాటు సాగిన ఈ సిరీస్‌ను మొత్తం 8,59,580 మంది వీక్షించారు. ఈ సిరీస్‌ను ఆస్ట్రేలియా 4-1 తేడాతో గెలుచుకుంది. మరోవైపు, ఆస్ట్రేలియా మహిళల జట్టు లార్డ్స్‌లో ఇంగ్లండ్‌ను ఓడించి ఏడోసారి ఐసీసీ టీ20 ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. గత ఏడాది అక్టోబర్-నవంబర్‌లో భారత్‌తో జరిగిన సిరీస్‌లో ఆసీస్ వన్డేలను 2-1తో గెలుచుకోగా, టీ20 సిరీస్‌ను భారత్ 2-1తో దక్కించుకుంది. అయితే, ఈ లాభాల జోరు రాబోయే రెండేళ్ల పాటు కొనసాగకపోవచ్చని క్రికెట్ ఆస్ట్రేలియా అంచనా వేస్తోంది. అంతర్జాతీయ టూరింగ్ షెడ్యూల్ కారణంగా మీడియా హక్కులు, మ్యాచ్‌ల ద్వారా వచ్చే ఆదాయం తగ్గే అవకాశం ఉండటంతో 2026-27, 2027-28 ఆర్థిక సంవత్సరాల్లో నష్టాలు రావొచ్చని పేర్కొంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా పురుషుల జట్టు టెస్టు సిరీస్ కోసం దక్షిణాఫ్రికాలో పర్యటిస్తోంది. ఆ తర్వాత నవంబర్ 13 నుంచి ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్, డిసెంబర్ 9 నుంచి న్యూజిలాండ్‌తో నాలుగు టెస్టుల సిరీస్ ఆడనుంది. అనంతరం జనవరి 21 నుంచి భారత్‌లో ఐదు టెస్టుల సిరీస్‌లో పాల్గొననుంది.

స్పోర్ట్స్

క్రీడాలోకంలో విషాదం.. మూడుసార్లు పారా గేమ్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ యాదవ్ బలవన్మరణం

నివాసంలో విషం తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు నిర్ధారణ

డోపింగ్ నిషేధంతో మానసిక ఒత్తిడికి గురైనట్లు సమాచారం

ఢిల్లీ ఆసుపత్రిలో నీరజ్ మృతదేహానికి పోస్ట్‌మార్టం

నీరజ్ మృతి చాలా దురదృష్టకరమన్న హెడ్ కోచ్ సత్యనారాయణ



భారత క్రీడా రంగంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆసియా పారా గేమ్స్‌లో మూడు స్వర్ణ పతకాలు సాధించి దేశ కీర్తిని పెంచిన స్టార్ అథ్లెట్ నీరజ్ యాదవ్ (42) ఆత్మహత్య చేసుకున్నాడు. ఢిల్లీలోని తన నివాసంలో బుధవారం విషం తీసుకుని బలవన్మరణానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో భారత క్రీడాలోకం దిగ్భ్రాంతికి గురైంది. ప్రస్తుతం ఆయన మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఢిల్లీలోని ఆసుపత్రికి తరలించారు. ఈ విషయాన్ని భారత పారా-అథ్లెటిక్స్ జట్టు హెడ్ కోచ్ ఎస్. సత్యనారాయణ ధ్రువీకరించారు. "నీరజ్ ఆత్మహత్య చేసుకోవడం చాలా దురదృష్టకరం. ఇలా జరగడం బాధాకరం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన ఆసియా పారా గేమ్స్‌కు డోపింగ్ నిషేధం కారణంగా నీరజ్ యాదవ్ అర్హత కోల్పోయారు. ఈ కారణంగానే ఆయన తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురై ఈ తీవ్ర నిర్ణయం తీసుకుని ఉండొచ్చని భావిస్తున్నారు. అయితే, ఆయన ఆత్మహత్యకు దారితీసిన కచ్చితమైన కారణాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. కోచ్ సత్యనారాయణ మాట్లాడుతూ.. "ఆయన ఆత్మహత్యకు కారణం ఇదేనని నేను కచ్చితంగా చెప్పలేను. కానీ, ఒక క్రీడాకారుడు గెలుపోటములను సమానంగా స్వీకరించగలగాలి. ఆయన ఇలాంటి తీవ్ర నిర్ణయం తీసుకోవడం విచారకరం" అని వ్యాఖ్యానించారు. భారత్‌కు చెందిన ప్రతిభావంతులైన పారా అథ్లెట్లలో నీరజ్ యాదవ్ ఒకరు. 2018 జకార్తా ఆసియా పారా గేమ్స్‌లో జావెలిన్ త్రోలో స్వర్ణం సాధించాడు. 2023లో హాంగ్‌జౌలో జరిగిన క్రీడల్లో జావెలిన్ త్రో, డిస్కస్ త్రో విభాగాల్లో రెండు స్వర్ణ పతకాలు గెలిచి చరిత్ర సృష్టించాడు. ఏడేళ్ల వయసులో పోస్ట్-పోలియో రెసిడ్యువల్ ప్యారాలిసిస్‌కు గురైన నీరజ్, మొదట వీల్‌చైర్ టెన్నిస్‌లో రాణించి, ఆ తర్వాత పారా-అథ్లెటిక్స్‌లోకి అడుగుపెట్టాడు. అతడు ఎఫ్55 కేటగిరీలో (సీటెడ్ షాట్ పుట్, డిస్కస్, జావెలిన్) పోటీ పడుతూ అంతర్జాతీయ వేదికలపై దేశానికి గర్వకారణంగా నిలిచాడు.



శబరిమల నేపథ్యంలో డివోషనల్ థ్రిల్లర్..
‘హరివరాసనం’ ఫస్ట్ లుక్ విడుదల!

మలయాళ నటుడు సాయిజు కురుప్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘హరివరాసనం’ నుంచి మేకర్స్ తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది జనవరి 15న మకర సంక్రాంతి సందర్భంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలలో వేలాది మంది భక్తుల నడుమ హీరో సాయిజు కురుప్, చిన్నారి బేబీ ఈవాతో కలిసి స్వామి సన్నిధిలో ప్రార్థన చేస్తున్నట్లుగా ఈ పోస్టర్ ఉంది. కేవలం భక్తి మార్గానికి మాత్రమే పరిమితం కాకుండా, ఒక తండ్రి – కూతుళ్ల భావోద్వేగ ప్రయాణం నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని మేకర్స్ తెలిపారు. ప్రముఖ దర్శకుడు రాజేష్ నాయర్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో సాయిజు కురుప్‌తో పాటు కోలీవుడ్ ప్రముఖ నటుడు యోగి బాబు, సితార విజయన్, సంపత్ రాజ్, జాయ్ మాథ్యూ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

నక్సలైట్ నాయకుడిగా ఆర్. నారాయణమూర్తి..
యూట్యూబ్‌లో దూసుకుపోతున్న ‘హుషారు 2’ టీజర్




టాలీవుడ్‌లో ఎలాంటి అంచనాలు లేకుండా వచ్చి యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్‌గా సంచలన విజయం సాధించిన చిత్రం ‘హుషారు’ (2018). సున్నితమైన హాస్యం, స్నేహం మరియు యువతను ఆకట్టుకునే అంశాలతో తెరకెక్కిన ఈ చిత్రానికి సీక్వెల్‌గా ఇప్పుడు ‘హుషారు 2’ వస్తోంది. తాజాగా ఈ సినిమాకి సంబంధించిన టీజర్‌ను మేకర్స్ విడుదల చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ యూట్యూబ్‌లో దూసుకుపోతోంది. మొదటి భాగాన్ని మించిన వినోదం, డబుల్ మ్యాడ్నెస్ మరియు ఊహించని యాక్షన్ ఎలిమెంట్స్‌తో ఈ టీజర్ ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. చిత్రగుంజ్ నేపథ్యంలో కథ.. ‘బాయ్స్ ఆర్ బ్యాక్’ అనే క్యాప్షన్‌తో మొదలయ్యే ఈ టీజర్‌లో, రాహుల్ రామకృష్ణ తన గ్యాంగ్‌తో కలిసి ఒక క్రేజీ ఐడియాను నిజం చేసుకోవడం కోసం ‘చిత్రగుంజ్’ ప్రాంతానికి వెళ్లడం చూపించారు. అడవి నేపథ్యంలో సాగే ఈ ప్రయాణంలో విలన్ల నుంచి తప్పించుకునే క్రమంలో కథ ఎన్నో ఆసక్తికర మలుపులు తిరుగుతుంది. ఈ టీజర్‌లో అందరికంటే ప్రధాన ఆకర్షణ, హైలైట్ పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి ఎంట్రీ. సాధారణంగా కమర్షియల్ చిత్రాలకు, ప్రత్యేక పాత్రలకు దూరంగా ఉండే ఆయన.. ఈ యూత్‌ఫుల్ సినిమాలో సాయుధ నక్సలైట్ నాయకుడిగా కనిపించి అందరినీ విపరీతంగా ఆశ్చర్యపరిచారు. టీజర్ చివరిలో ఆయన చెప్పే “తమ్ముళ్లూ వేట మొదలెడదామా!” అనే పవర్‌ఫుల్ డైలాగ్ సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. మొదటి భాగంలో ‘కబూమ్’ బీర్ తయారీ చుట్టూ సరదా సన్నివేశాలు నడిస్తే, ఈ సీక్వెల్‌లో ‘టేకిలా’ బిజినెస్ మరియు అడవి నేపథ్యంలో సాగే యాక్షన్, కామెడీ ఎపిసోడ్స్ హైలైట్‌గా నిలవనున్నాయి. రాహుల్ రామకృష్ణ తనదైన శైలి సెటైర్లు, కామెడీ టైమింగ్‌తో టీజర్‌ను మరింత నవ్వులు పూయించేలా మార్చారు. ఈ చిత్రంలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి ఆంటోనీ, దినేష్ తేజ్, శశిధర్ కొచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. మొదటి చిత్రాన్ని విజయవంతంగా తెరకెక్కించిన శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహిస్తున్నారు.

‘రామాయణ’ చూసి ఆశ్చర్యపోయా..

‘లార్డ్ ఆఫ్ ది రింగ్స్’తో పోల్చిన హాలీవుడ్ విమర్శకుడు!



భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’పై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ లాస్ ఏంజెలెస్‌లో బుధవారం ఉదయం భారత కాలమానం ప్రకారం జరిగింది. చిత్ర బృందంతో పాటు పలువురు అంతర్జాతీయ సినీ విమర్శకులు ఈ ప్రత్యేక ప్రదర్శనకు హాజరయ్యారు. సినిమా ఇంగ్లిష్ వెర్షన్‌ను వీక్షించిన ఓ విమర్శకుడు చేసిన పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. 2001లో విడుదలైన ‘ది లార్డ్ ఆఫ్ ది రింగ్స్’ సినిమా చూసినప్పుడు కలిగిన అద్భుతమైన అనుభూతి, ఇప్పుడు ‘రామాయణ’ చిత్రాన్ని చూసినప్పుడు మరోసారి కలిగిందని ఆ అంతర్జాతీయ విమర్శకుడు పేర్కొన్నారు. ఈ కామెంట్స్ సినిమా తనపై ఎంతటి ప్రభావం చూపిందో తెలియజేస్తోంది. ముఖ్యంగా భగవాన్ శ్రీరాముడి పాత్రను తెరపై ఆవిష్కరించిన తీరును ఆయన ప్రశంసించారు. అయితే, ప్రస్తుతం సినిమా పూర్తి సమీక్షలను ప్రచురించడంపై ఆంక్షలు ఉండటంతో కథ, నటీనటుల ప్రదర్శన, సాంకేతిక అంశాలపై ఆయన పెద్దగా స్పందించలేదు. రివ్యూలపై ఆంక్షలు తొలగిన తర్వాతే తన పూర్తి అభిప్రాయాలను వెల్లడించనున్నట్లు తెలిపారు. ‘రామాయణ’ తొలి భాగం ముగింపు ప్రేక్షకులను ఆశ్చర్యానికి గురిచేసేలా ఉంటుందని కూడా ఆ విమర్శకుడి స్పందన ద్వారా తెలుస్తోంది. సినిమా చివర్లో తెర నల్లగా మారినప్పుడు తాను ఆశ్చర్యంతో గట్టిగా అరిచానని ఆయన పేర్కొన్నారు. ఈ ముగింపు రెండో భాగంపై ఆసక్తిని మరింత పెంచేలా ఉంటుందని అంచనా వేస్తున్నారు. తన పూర్తి సమీక్షను ఆదివారం ప్రచురిస్తానని, అప్పటికి సమీక్షలపై ఉన్న ఆంక్షలు తొలగుతాయని ఆయన తెలిపారు. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా, సాయిపల్లవి సీత పాత్రలో, యశ్ రావణుడి పాత్రలో నటిస్తున్నట్లు ప్రచారంలో ఉంది. సన్నీ డియోల్, రవి దూబే, అరుణ్ గోవిల్, లారా దత్తా, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్, అనుపమ్ ఖేర్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. నమిత్ మల్హోత్రా నిర్మాణ బాధ్యతలు చేపట్టగా, యశ్ కూడా నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు.



‘రామాయణ’ ఇంగ్లిష్ వెర్షన్‌లో 25 నిమిషాలు కట్

ప్రపంచ ప్రీమియర్‌లో ఆసక్తికర విషయం!

భారతీయ ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’ మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ సినిమా ప్రపంచ ప్రీమియర్ అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో ఘనంగా జరిగింది. అకాడమీ మ్యూజియం ఆఫ్ మోషన్ పిక్చర్స్‌లోని డేవిడ్ గెఫెన్ థియేటర్‌లో నిర్వహించిన ప్రత్యేక ప్రదర్శనకు భారీ సంఖ్యలో ప్రేక్షకులు హాజరయ్యారు. చిత్ర ప్రధాన బృందం కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంది. అయితే, ప్రదర్శించిన ఇంగ్లిష్ వెర్షన్ నిడివిపై ఇప్పుడు ఆసక్తికర చర్చ జరుగుతోంది. లాస్ ఏంజెల్స్‌లో ప్రదర్శించిన ఈ సినిమా ఇంగ్లిష్‌లోకి అనువదించిన త్రీడీ వెర్షన్ అని సమాచారం. ఈ వెర్షన్‌ను చూసిన పలువురు ప్రేక్షకులు, అసలు హిందీ వెర్షన్‌తో పోలిస్తే నిడివి తక్కువగా ఉందని పేర్కొన్నట్లు తెలుస్తోంది. హిందీ వెర్షన్ మూడు గంటలకు పైగా ఉంటుండగా, ఇంగ్లిష్ వెర్షన్‌లో సుమారు 25 నిమిషాల నిడివి తగ్గినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ మార్పునకు అసలు కారణం ఏమిటన్నది ఇంకా స్పష్టంగా తెలియలేదు. ఇంగ్లిష్ వెర్షన్‌లో కొన్ని పాటలను తొలగించి ఉండవచ్చని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. పాటల నిడివి తగ్గించడం వల్లే సినిమా మొత్తం నిడివిలో వ్యత్యాసం వచ్చి ఉండవచ్చని కొందరు భావిస్తున్నారు. కానీ చిత్ర బృందం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా, యశ్ నిర్మిస్తున్నారు. రణ్‌బీర్ కపూర్, యశ్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. భారతీయ ఇతిహాసమైన రామాయణాన్ని ప్రపంచ ప్రేక్షకులకు పరిచయం చేసేలా భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్, హాన్స్ జిమ్మర్ సంగీతాన్ని అందిస్తున్నారు. భారతీయ సంగీత ప్రతిభతో పాటు అంతర్జాతీయ స్థాయి సంగీత దర్శకుడి భాగస్వామ్యం కూడా ఈ ప్రాజెక్టుపై అంచనాలను పెంచుతోంది. ‘రామాయణ: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్’ తొలి భాగాన్ని 2026 నవంబర్ 5న విడుదల చేయడానికి చిత్ర బృందం సిద్ధమవుతోంది. ప్రపంచ ప్రీమియర్ పూర్తవడంతో సినిమా గురించి మరిన్ని వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా హిందీ, ఇంగ్లిష్ వెర్షన్ల నిడివిలో తేడా ఎందుకు వచ్చిందనే అంశంపై చిత్ర బృందం స్పష్టత ఇస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512